ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, 17 ఆగస్టు, 2000

-- వాల్యూం --IV, నంబరు -6

శకసంవత్సరము - 1922, శ్రావణం - 26

THURSDAY, THE 17TH AUGUST, 2000

-- VOL --IV, NO. -6

26 - SHRAVAN, 1922 - S.E.


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యానారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( మూడవ సమావేశము ః ఆరవ రోజు )

గురువారము, 17 ఆగష్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

## సభా కార్యక్రమము

SRI N.INDRASENA REDDY:(Malakpet) Madam Speaker, I am on Point of Order.

మేడమ్ స్పీకర్ ః అసెంబ్లీ స్టార్ట్ కాకుండానే పాయింట్ ఆఫ్ ఆర్డరా?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి ః గం. 8 .30 కు మీరు కూర్చోగానే ప్రొసీడింగ్స్ స్టార్ట్ అయినట్లే. మనం బి.ఎ.సి.లో మాట్లాడుకున్నపుడు ఈ రోజు క్వశ్చన్ అవర్ వుంటుందని అనుకున్నాం . క్వశ్చన్ అవర్ తరువాత ఐ.ఎస్.ఐ.యాక్టివిటీస్ మీద 304 ఈవాళ వస్తుందని అన్నారు. కాని ఎజండాలో చూస్తే 304 కాని, క్వశ్చన్ అవర్ కాని లేవు. ఇక్కడ సభ్యుల యొక్క హక్కులు పోతున్నాయి. వాటిని కాపాడవలసిన వారు మీరే. కాబట్టి దానిగురించి మీరు చెబుతాంని ఆశిస్తున్నాను. 304 రేపు ఇస్తారా, క్వశ్చన్ అవర్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు అనేది చెప్పండి.

శ్రీ డి. నాగేందర్ ః (ఆసిఫ్‌నగర్) మేడమ్, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ . మా నాయకులు కాని, బి.ఎ.సి.లో పాల్గొన్న సభ్యులందరూ ' డిస్కషన్ ఆన్ పవర్ టారిఫ్' కావాలని అన్నారు. కాని ఇక్కడ చూస్తే, ''డిస్కషన్ ఆన్ పవర్ సెక్టార్, రిలేటెడ్ ఇష్యూస్ ఇన్ ఆంధ్రప్రదేశ్ '' అని చెప్పారు. మేము క్యాటగరికల్‌గా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాము, ' పవర్ టారిఫ్ 'కు సంబంధించి, రోల్ బ్యాక్ గురించి ఏమి చర్య తీసుకున్నారో చెప్పమనండి. రోల్

బ్యాక్ గురించి మేము 2 రోజులనుంచి గొంతు చించుకుంటున్నాము, అరుస్తున్నాము. 'డిస్కషన్ ఆన్ పవర్ సెక్టార్ ' అని అంటున్నారు. ... .. ...

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నిన్న నా స్పీచ్‌లో అన్ని విషయాలపై రిప్లయ్ చెప్పాలనుకున్నపుడు చాలావరకు అడుగడుగున అడ్డుపడుతూ వచ్చారు.

(అంతరాయం)

శ్రీ జె.సి .దివాకర రెడ్డి (తాడిపత్రి)ః ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం . రోల్ బ్యాక్ చేస్తారా లేదా అనేద చెప్పండి.

(అంతరాయం)

SRI N.CHANDRABABU NAIDU: We want development but not destruction. మీరు రెండున్నర గంటలు మాట్లాడి ఒక్క నిమిషంలో నేను చెప్పాలంటున్నారు. ఆ రోజు మీరు 5 గంటలు మాట్లాడి, ఈ రోజు నేను రిప్లయి ఇవ్వకుండా అడ్డు పడడం న్యాయం కాదు.

(అంతరాయం)

నేను అనేది మీరందరూ కలిసి 5 గంటలు మాట్లాడారు. నన్ను సమాధానం చెప్పనివ్వండి. చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ... .. .. .

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల)ః ముఖ్యమంత్రిగారు మమ్మల్ని బెదిరిస్తున్నారు ... ...

(అంతరాయం )

శ్రీ ఎన్..చంద్రబాబు నాయుడు ః మేము డవలప్‌మెంట్ కావాలని అంటున్నాము. మీరు వినాలి, ఉన్న విషయాలను చెబుతున్నాను. నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను. ప్రతిపక్ష నాయకులు రెండున్నర గంటలు మాట్లాడి, ఒకటిన్నర గంటలు మైసూరా రెడ్డిగారు మాట్లాడి, మొత్తం అందరూ కలసి 5 గంటలు మాట్లాడి, ఈ రోజు ఒక్క ముక్కలో నన్ను రోల్ బ్యాక్ చెప్పమంటే ఇది న్యాయమా అని అడుగుతున్నాను. రిప్లయి ఇచ్చాక నిర్ణయించాలి కాని మాకు సమాధానం వద్దు, మేము మాట్లాడేసాము, రోల్ బ్యాక్ కావాలి అని అడగడం మంచిది కాదు.

(అంతరాయం)

మేము డవలప్‌మెంట్ కావాలని అంటున్నాము. అడ్డు పడడం కాదు, అభివృద్ధికి అడ్డు పడడం మంచిది కాదు మీకు.

(అంతరాయం )

MADAM SPEAKER: Please resume your seats.

SRI D.SRINIVAS: Madam Speaker, you give me half a minute time to speak.

MADAM SPEAKER: I Don't allow any body. Please resume your seats.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఏ పరిస్థితులలో రేట్లు పెంచాల్సి వచ్చిందనే విషయం మీద నేను మాట్లాడుతూ వచ్చాను. ఈ రోజు చూసినట్లయి తే .. .. .

(శ్రీ జె.సి. దివాకర రెడ్డిచే అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారిని చెప్పనివ్వండి . ఐ కాల్డ్ ది సి .ఎం .

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మొత్తం రాష్ట్రంలో హైడ్రో థర్మల్ మిక్స్ చూసినట్లయితే 1994-95లో 34.66 శాతం వుంటే, ఈ రోజు చూస్తే 82 శాతానికి పెరిగింది. హైడ్రో థర్మల్ ప్రొడక్షన్ రివర్స్ అయిపోయింది. ఆ రకంగా భారం ఎక్కువ అయిపోయింది. అదేవిధంగా ఇండస్ట్రియల్ కన్జమ్షన్ గ్రోత్ స్టాగ్నేట్ అయింది. 7000 మిలియన్ యూనిట్లకు స్టాగ్నేషన్ రావడం జరిగింది . థర్మల్ చూస్తే, కోల్ కాస్ట్ ఈ 5 సంవత్సరాలలో 28 శాతం పెరిగింది. పెర్ క్యాపిటా కన్‌జమ్‌షన్ బాగా పెరిగింది. ఈ విధంగా చూసినా ...

(కాంగ్రెసు సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

MADAM SPEAKER: I Don't allow any body. Let the Chief Minister complete his reply.
సి.ఎం . రిప్లయ్ చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్‌లో మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు మీరు అడగవచ్చు.

( కాంగ్రెసు సభ్యుల నుచి '' వుయ్ వాంట్ రోల్ బ్యాక్'', '' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' అని నినాదాలు)
మీకు క్లారిఫికేషన్స్‌లో టైమ్ ఇస్తాను, అప్పుడు అడగండి. ముఖ్యమంత్రిగారిని రిప్లయి చెప్పనివ్వండి.
ఉ. 8.40

( తెలుగుదేశం పార్టీ సభ్యులు '' వుయ్ వాంట్ డెవలప్‌మెంట్ '' అని నినాదాలు చేయగా కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు '' పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి'', ''మృత్యువై కబళించిన విద్యుత్ బిల్లు'', '' పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి '', అని వ్రాయబడి వున్న ''ప్లే కార్డు''లను సభలో ప్రదర్శించారు.)

శ్రీ పై .రామకృష్ణుడు : ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. అధ్యక్షా, ఈ శాసన సభలోకి ఇటువంటి డిమాన్‌స్ట్రేషన్స్ తీసుకురావడం రూల్స్‌కు విరుద్ధం . ఏదైనా పాంప్లెట్ తీసుకురావాలన్నా, లేక ఎగ్జిబిట్ చేయాలన్నా అధ్యక్షుల వారి పర్మిషన్ తీసుకోవాలి. అధ్యక్షుల వారి పర్మిషన్ లేకుండా ఎవరూ కూడా ఏ రకమైన డిమాన్‌స్ట్రేషన్ చేసినా అది రూల్స్‌కు విరుద్ధం . I would like to know as to whether permission has been given to the Members to demonstrate all these play cards.

(కాంగ్రెసు సభ్యులు ''పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' '' వుయ్ వాంట్ రోల్ బ్యాక్'' అని నినాదాలు చేసారు.)

Madam Speaker, I have a point of submission. మెంబర్స్ వెల్‌లోకి వచ్చినా కాని, లేకపోతే నిలబడి వున్నా కాని, I appeal to all the Members who are in the Well of the House to atleast maintain courtesy and etiquette because we have framed code of conduct. The Members have to observe the code of conduct. ఎవరైతే మెంబర్స్ వెల్‌లో వున్నారో, వారు స్పీకరుగారికి వెన్ను చూపించి నిలబడడం అనేది మంచిది కాదు. ఈ కనీస సాంప్రదాయాలనైనా గౌరవ సభ్యులు నేర్చుకోవాలని మనవి చేస్తున్నాను. మీరు ఇప్పటికే రూల్స్‌కు విరుద్ధంగా, సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. వెల్‌లోకి రావడమే తప్పు. స్పీకరు గారికి వెన్ను చూపి నిలబడడం అనేది ఇంకా తప్పు. గౌరవ సభ్యులు కోడాఫ్ కాండక్ట్ పాటించవలసిందిగా కోరుతున్నాను. సాంప్రదాయాలకు విరుద్ధంగా వెళ్లడం అనేది మంచిది కాదని మరోసారి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారికి నేను అప్పీల్ చేస్తున్నాను. మీ సభ్యులకు చెప్పండి, కనీస సభ్యతను పాటించి ప్రవర్తించమని, కనీసం వెల్‌లోనైనా.

( కాంగ్రెసు సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులకు నేను మనవి చేస్తున్నాను. ఇది పద్ధతి కాదు. ఈ హౌజ్‌ను స్టాల్ చేయడం కరెక్ట్ కాదు , హౌజ్‌లో దౌర్జన్యం చేయడం కరెక్టు కాదు. హౌజ్‌లో ఎప్పుడూ చేయని విధంగా రౌడీయిజంతో, కావాలని ఈ విధంగా చేస్తున్నారు. రెచ్చగొట్టేలాగ ప్రవర్తిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను, మీ సభ్యులకి చెప్పండి. ఇది మంచి పద్ధతి కాదు, ప్రజాస్వామ్యం వుంది, అసెంబ్లీకి కొన్ని నియమాలున్నాయి, ఆ నియమాల ప్రకారం పోవలసిన అవసరం వుంది . మీరు ఇదే కావాలనుకుంటే, ఆ రోజు 5 గంటలు ఎందుకు మాట్లాడారు? మీరు 5 గంటలు మాట్లాడి, ఒక్క ముక్కలో రోల్ బ్యాక్ చెప్పాలనుకుంటే, మీరు కూడా ఆ రోజు ఒకే ముక్క చెప్పి వుంటే చాలా సభ్యతగా వుండేది. అప్పుడు 5 గంటలు మాట్లాడి, ఇప్పుడు ఇలా హౌజ్‌ను స్తంభింపజేయడం మంచిది కాదు. ఇది మీకు హుందాతనంగా వుండదు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పోవాలి కాని దౌర్జన్యంతోనో, రౌడీయిజంతోనో కాదని కూడా మీ ద్వారా ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః రాజశేఖరరెడ్డి గారూ, మీరు మీ సభ్యులని ఆర్డర్‌లో పెట్టండి. సీనియర్ సభ్యులు అయి వుండి కూడా, సాంప్రదాయాలను మరచిపోయి స్పీకరుకు వెన్ను చూపి నిలబడడం చాలా అమానుషం . మీరు సభా సాంప్రదాయాలను గుర్తుకు తెచ్చుకోండి. వరదరాజుల రెడ్డిగారూ, మీరు చాలా సీనియర్ సభ్యులు. సభా సాంప్రదాయాలను కొత్తవారికి నేర్పండి.

( అంతరాయం )

ఉ. 8.50

మేడమ్ స్పీకర్ :- దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం)

( ''పెంచిన ధరలకు హద్దే లేదా, చంద్రబాబునాయుడికి బుద్ధే లేదా '', '' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి '', '' రోల్ బ్యాక్ ఆర్ గో బ్యాక్ '', అని కాంగ్రేస్ సభ్యులనుంచి నినాదాలు)

మేడమ్ స్పీకర్ :- దయచేసి సభ్యులు కూర్చోండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Point of order, Madam.

MADAM SPEAKER: What is your point of order?

SRI P. ASHOK GAJAPATHI RAJU: The behaviour that we have seen now is against all norms of Parliamentary Democracy. I draw your attention to Rule 277. It says: (xi) shall not shout slogns in the House; (xii) shall not sit or stand with his back towards the Chair; (xiii) shall not wear or display badges of any kind in the House; ఇవన్నిటికి వ్యతిరేకంగా గౌరవ సభ్యులు ప్రవర్తిస్తున్నారు. కాంగ్రేస్ పార్టీ వారు ఒక జాతీయ పార్టీకి చెందిన వారని అంటుంటారు. పార్లమెంటరీ డెమాక్రసీ పైన నమ్మకం లేక ఈ విధంగా ప్రవర్తించడం మంచిది కాదు. దీనిని ప్రతి ప్రజాస్వామిక శక్తి ఖండించాలి. తమరు ఈ డైరెక్షన్ని రీఇటరేట్ చేయాలి. ఈ విధంగా ప్రవర్తించడం మంచిపని కాదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గార్ని కోరేదేమంటే ఇవి నాయకత్వ లక్షణాలు కానేకావు. Filibustering is not a good practice. It has become habitual in your case. Please revise your decision. Please behave like Parliamentarians. Please rise to the occasion as Leader of Opposition and not as a Leader heading a Group of Filibustering.

(అంతరాయం )

( ''ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం '' అని కాంగ్రేస్ సభ్యులనుంచి పదే పదే నినాదాలు)

మేడమ్ స్పీకర్ :- దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి. ముఖ్యమంత్రి గారి రిప్లయి అయిన పిమ్మట క్లారిఫికేషన్స్‌కి తప్పకుండా అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌరవ సభ్యులు ఎవరైతే ' వెల్ ' లోకి వచ్చి నిలబడ్డారో, అలాగే సభ్యులెవరైతే వారి వారి స్థానాల్లో లేచి నిలబడ్డారో వారు రూల్ 277 ని చూస్తే కోడాఫ్ కాండక్టు, మెంబర్స్ శాసన సభలో ఎట్లా బిహేవ్ చేయాలో అందులో స్పష్టముగా తెలియజేయడం జరిగింది. ఈ గైడ్ లైన్స్‌ని తిరస్కరించి, వ్యతిరేకంగా ఎవరైతే ప్రవర్తిస్తారో, వారిపైన తగు చర్యలు తీసుకోడానికి తమరికి అవకాశం ఉంది. ఆ రూల్స్ అన్ని చదువుతాను. Whilst the House is sitting, a Member:- (ii) shall not interrupt any Member while speaking by dis-orderly expression or noises or in any other dis-orderly manner ; (viii) shall maintain silence when not speaking in the House; (ix) shall not obstruct proceedings or interrupt and shall avoid making running commentaries when speeches are being made in the House; (xi) shall not shout slogans in the House; (xii) shall not sit or stand with his back towards the Chair; (xv) shall not display flags, emblems or any exhibits in the House without the permission of the Speaker. Besides these, sub-rule (xvii) says: (c) A member shall not distribute within the presincts of the Assembly any literature, questionnaire, pamphlets, press notes, leaflets etc. not connected with the business of the House; (xix) shall not tear off documents in the House in protest; and finally (xxi) shall not sit on Satyagrah or Dharna inside the House.

ఉ.9.00

ఇన్ని రూల్స్, ఇంత కోడ్ ఆఫ్ కాండక్ట్ వున్నా, ఇంత డిసిప్లినరీ ప్రొసిడింగ్స్ ఈ హౌస్‌లో వున్నాయి. ఇప్పటివరకు ఈ విధంగా జరగటం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మొదటిసారి . ఈవిధంగా, ఇంత దారుణంగా హౌస్ ప్రొసీడింగ్స్ జరగకుండా, 4 రోజుల నుంచి హౌస్‌ను స్థంభింపచేసి, రాష్ట్రంలో వుండే మిగతా అంశాలను ప్రక్కన పెట్టి, సభ సమయాన్ని వృథాచేయడం ఏమాత్రం సబబుకాదని, ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డిగారికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి వారి సభ్యులను కూర్చోమని చెప్పమనండి . వారు ఈ విధంగా ఇలా డిమాండు చేయడం మంచి సంప్రదాయం కాదు. వారికి ఏమాత్రం రూల్స్‌మీద, శాసనసభ సంప్రదాయం మీద గౌరవం వున్నట్లయితే వెంటనే వారి సభ్యులందరినీ తమ తమ సీట్లలో కూర్చుని సభను జరగనీయమని చెప్పండి.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః– రాజశేఖర రెడ్డిగారూ, మీ సభ్యులను వారి వారి స్థానాలలో కూర్చోమని చెప్పండి.

(అంతరాయం )

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్)ః– మేడమ్ గారూ వారికి తప్ప మాకు అవకాశం ఇవ్వరా? కాంగ్రెసు, టి.డి.పిలు తప్ప మిగతా పార్టీలు ఈ రాష్ట్రంలో లేవా? మాది కూడా జాతీయపార్టీనేనండి. మాకూ అవకాశం ఇవ్వండి. మాకు ఎందుకు అవకాశం ఇవ్వరు?

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః–మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

శ్రీ ఎస్.రాజయ్యః–ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. అసలు ధరలు తగ్గిస్తారాలేదా?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, Point of Order.

MADAM SPEAKER: What is your Point of Order?

Dr. M.V.MYSOORA REDDY(Kamalapuram): When the House is not in order, how he could be allowed Point of Order?

(INTERRUPTIONS)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, besides what was mentioned earlier by me as also by the Hon'ble Minister for Legislative Affairs under Rule 277, I now draw your attention to Rule 280. The sub-rule (viii) says: A member while speking shall not use his right of speech for the purpose of obstructing the business of the House.

So, the rules have on all counts been violated today. The Chief Minister has to reply on a Debate which took place where the major Opposition which is filibustering today took five hours. We have also our right to reply. This right makes Parliamentary Democracy vibrant. It is our concern that the Leader of the Opposition and his Party as also CPM are acting against the institution of Parliamentary Democracy. This is my point of order.

I request ruling from the Chair and also through the Chair request the Leader of the Opposition to behave like a Democrat.

(INTERRUPTIONS)

ఉ.9.10

మేడమ్ స్పీకర్ : మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. హౌస్ ఆర్డర్లో లేకుండా నేను అవకాశం ఇవ్వను.

(శ్రీఎస్. రాజయ్య, శ్రీ గుమ్మడి నరసయ్య పోడియంను వదలి తమ తమ స్థానాలలో కూర్చొన్నారు.)

శ్రీ ఎన్.నరసింహయ్య: అధ్యక్షా, ఈ రోజు బిజెపి సభ్యుడు అనవసరమైన వాగ్వివాదానికి దిగుతున్నాడు . (అంతరాయం) ఈ రోజు సభ సార్టుకాగానే తమరు కాంగ్రేస్ వారికి బిజెపి వారికి అవకాశం ఇచ్చారు. నిన్న ముఖ్యమంత్రిగారే గౌరవ సభ్యులను ఉద్దేశించి ''ఊరుకోండయ్యా '' అని ఆ రకంగా వ్యంగ్యంగా మాట్లాడినట్లు అన్ని పత్రికల్లోను వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఆ రకంగా మాట్లాడడం అనేది ఎంతవరకు సమంజసమైన చర్య? ఒక లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడే తీరేనా ఇది. కరెంటు ఛార్జీలు తగ్గిస్తారా లేదా? ప్రజలు ఎంతో ఆంధోళనగా ఉన్నారు.మీరు కూర్చోండి అంటారు, కూర్చోండి అనే పని స్పీకర్గారు చేస్తారు. గతంలో ఒక్క లీడర్ అయినటువంటి నాయని నరసింహరెడ్డిగారిని పిలచారు శ్రీ ఓంకార్ గారిని పిలచారు .నిన్న బిజెపి వారిని పిలచారు .మూడు రాష్ట్రలలో అధికారంలో ఉండి దేశ రాజకీయాలనే ఇవాళ ప్రతిబింబిస్తున్నాము కావాలని చెప్పి మా నోరు నొక్కుతున్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధక్షా, ఈ రోజు నిన్న,మొన్న కూడా చూస్తున్నాము .మీరు ఈ సభలో మా హక్కులను కాపాడవలసిన అవసరం వుంది. ఈ సభను ఏరకంగా నడుపుకోవాలి, మన ప్రొసీడింగ్సు ఎట్లా కండక్టు చేసుకోవాలి. ఇంతకు ముందు ఉన్న ఎథిక్స్ కమిటీ వారు కూర్చొని డిసైడ్ చేశారు. కొన్ని నారమ్స్ కొన్ని పద్దతులు పెట్టారు. ఆ పద్దతి కాదు అని చెప్పి ఎవరికి వాళ్లువెళ్లి వెంటనే డిసైడ్ చేయమనే రీతిలో దౌర్జన్యంగా ఇక్కడ ప్రవర్తించడం, అన్వాంటెడ్ వాటిని ఇక్కడ ఎగ్జిబిట్ చేయడం సరైనటువంటిది కాదని చెప్పి నేను మనవిచేస్తున్నాను .

(అంతరాయం)

కాబట్టి స్పీకర్గా మీరు ఉన్నప్పుడు ఈ హౌస్ని ఆర్డర్లో పెట్టండి . మాకు హక్కులున్నాయి దీనిని ముందుకు తీసుకొని వెళ్లాలి. గత వారం రోజుల నుంచి మాకు ఉన్నటువంటి హక్కులను హరించి వేస్తున్నారు. క్వొశ్చన్ అవర్,జీరో అవర్, కాలింగ్ అటెన్షన్, 304 పోతున్నాయి. ఇది సరైనటువంటిది కాదు. ఇవాళ మీరు త్వరగా విద్యుత్ఛక్తి మీద చర్చ పూర్తి చేయండి.నిన్న బడ్జెటు మీద ఉపన్యాసం ప్రారంభించవలసి ఉండెను,8మనం లిమిటెడ్ డేస్ నిర్ణయం చేసుకొన్నాము. మొత్తం రాష్ట్రానికి సంబంధించినటువంటి విషయాలు చర్చించుకోవాలి.కాంగ్రేస్ వారు ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారా లేదా అన్నారు. సమాధానం చెప్పేటప్పుడు చెప్పనీయకుండా అడ్డుపడుతున్నారు. ఇది కాంగ్రేస్కు తెలుగుదేశం పార్టీకి సంబందించిన విషయం కాదు. మొత్తం రాష్ట్ర ప్రజలకు సంబందించిన విషయం . కాంగ్రేస్ వారు గొడవ చేస్తే అధికార పక్షం వాళ్లు అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారి చేత సమాధానం చెప్పించండి. మేము రేట్సు తగ్గించాలని,శ్లాబ్సును మాడిఫై చేయాలని ,మెట్ట ప్రాంతాలకు మిగతా ప్రాంతాలకు ఉండే వ్యత్యాసాన్ని తగ్గించాలని అడిగాము. వీటి మీద సమాధానం వస్తుందని ఆశిస్తున్నాము.నేను ఇక్కడ నుంచి పాయింటు ఆఫ్ ఆర్డరు అడిగితే నా ఫేస్ తమరికి కనిపించకుండా కావాలనిచెప్పి అడ్డంపెట్టి

దౌర్జన్యంగా ప్రవర్తించడం దీనిని తీవ్రంగా నిరశిస్తున్నాను. కాంగ్రేస్ సభ్యులయొక్క ప్రవర్తన సరైనటువంటి దిశలో లేదని చెబుతున్నాను. స్పీకర్‌గారు మా హక్కులను కాపాడవలసిన బాధ్యత మీమీద వుంది కాబట్టి మా హక్కులను కాపాడి సభను హుందాగా ముందుకు జరగడానికి కృషి చేయాలని చెప్పి మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

పెద్ద దయ్యం ఇక్కడే వుంది.'' మీరు మాకు చెప్పనక్కరలేదు. మైకులు విరిచిన సంగతి మాకు తెలుసు. ఈ యొక్క కాంగ్రేస్ వాళ్లు మొత్తం ఎక్కడెక్కడ ఏమి చేస్తున్నారో మాకు తెలుసు.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు రూలు 277లో చాలా క్లియర్‌గా వున్నది. సభలో ప్లే కార్డ్సు, పాంప్లెట్సు మరియు ఎంబ్లమ్స్ డిస్‌ప్లే చేయకూడదు. మీరు చాలా సీనియర్ సభ్యులు, చాలా మంది కొత్త సభ్యులు కూడా ఉన్నారు . కాబట్టి వారు కూడా రూల్సు పాటించవలసిందిగా కోరుతున్నాను.

SRI Y.S. RAJASHEKAR REDDY: Madam Speaker, thanks a lot. Thanks a lot. స్పీకర్‌గారు, చాలా సీనియర్ శాసన సభ్యురాలిగా ప్రస్తుతం స్పీకర్‌గా మీరు మాకు రూలు 277 చూపించారు . Whilist the House is sitting, a member: (a) shall not read any book, newspaper, letter except in connection with the business of the House (b) shall not interrupt any member while speaking by disorderly expression or noices or any other disorderly manner etc. etc. …… రూల్సు ఎప్పుడు వచ్చాయో కొంచము గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు రూల్సు ఎప్పుడు వచ్చినా మనం ఫాలో కావలసిన బాధ్యత వుంది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, తమరు ప్రతిపక్ష సభ్యురాలిగా ఇక్కడ ఉన్నప్పుడు ప్రస్తుత శాసనసభా నాయకులు గౌరవనీయులైన చంద్రబాబునాయుడుగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, శ్రీ అశోకగజపతిరాజుగారు ముఖ్యమైన సభ్యుడిగా ఇక్కడ ఉన్నప్పుడు1989 నుంచి 1994వరకు కాంగ్రేస్ పార్టీ అధికారంలో –ఉన్నప్పుడు ఈ రోజు మాదిరిగా ప్లేకార్డ్సు కాదు నల్ల జండాలు డిమానిస్ట్రేషన్ చేసిన విషయం మర్చిపోయారా అని అడుగుతున్నాను.

(కాంగ్రేస్ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

మేడమ్ స్పీకర్: మీరు వాళ్లనే ఫాలో అవుతారా?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వాళ్లని ఫాలో అవుతున్నానా లేదా అనే విషయానికి వస్తున్నాను. మనం జనరల్‌గా పార్లమెంటరీ ప్రాక్టీటస్‌కి తలమానికంగా పార్లమెంటును తీసుకొంటాము లేక బ్రిటీష్ పార్లమెంటును ఆదర్శకంగా తీసుకొంటాము. ఈ రూల్సు చాలా రోజులుగా ఉన్నాయి. 40,50 సంవత్సరాలనుంచి కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉండగా ఐయామ్ నాట్ ఈల్డింగ్

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: I am not interrupting you.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: స్పీకర్‌గారు ఇది ఎంత చండాలంగా ఉందో ఒకసారి చూడమని కోరుతున్నాను. నేను మాట్లాడుతూవుంటే మైకు ఎట్లా వెళ్లి పొయింది అక్కడికి?

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I want to rectify the records.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ అసెంబ్లీ ప్రత్యేకంగా ఒంటెద్దు పోకడగాపోతుంది. నేను మాట్లడుతూవుంటే మైకు అక్కడికి ఎట్లా పోతుందని అడుగుతున్నాను.

శ్రీ వై రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతున్న సందర్భంలో చైర్‌ని ఉద్దేశించి ఓ.కె. అనడం ఒకటి. అదే విధంగా చైర్ ఉద్దేశించి అమ్మా అనడం అనేటటువంటి సాంప్రదాయాలు ఎక్కడా లేవు. చైర్ ను గురించి అధ్యక్షా అనవచ్చు, లేకపోతే స్పీకర్ అనవచ్చు . ముఖ్యంగా రూల్సు ఎట్లావుంటే అట్లా అనవచ్చు. ఓ.కే ., అమ్మా అనేటటువంటి పదాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో వాడకూడదు.

(అంతరాయం)

ఉ.9.20

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: మీకు కనపడుతుంది ఆ వైపు మాత్రమే, ప్రతిపక్షం మీకు కనపడటంలేదు. మీరు మైకు ఆపుచేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: 'అధ్యక్షా' అనవచ్చు, ' స్పీకర్' అనవచ్చు లేకపోతే రూల్స్‌లో మరొకరకంగా ఏమైనా ఉంటే ఆరకంగా పిలవవచ్చు. 'ఓకె', 'అమ్మ', 'అయ్యా' అనే పదాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో లేవనే విషయం గ్రహించాలి.

( అంతరాయం )

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అమ్మా, మేము మాట్లాడుతుంటే ఆయనగారు లేవగానే మైక్ అక్కడకు పోయింది. ఇంతకంటే పక్షపాత ధోరణి ఈ హౌస్‌లో మరొకటి ఉందా అని అడుగుతున్నాను. పక్షపాత ధోరణితో ఈ హౌస్ వ్యవహరించబడుతుందనటంలో అనుమానం లేదు. మీరు మాకు అవకాశం ఇచ్చారు, మట్లాడుతున్నాము. మధ్యలో వీరు రూల్స్ చెబుతున్నారు.

( అంతరాయం )

SRI P.ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, I have a Point of Order. The Leader of the Opposition's behaviour is..........

(.interruptions)

Madam Speaker, you are the repository of this august House. పక్షపాత ధోరణి అనటం 'షేమ్'.

Madam Speaker, I would like to submit to you that this is the first time that Sri Y.S. Rajashekar Reddy, the so-called, Leader of the Opposition has started....... (interruptions) అప్పుడు జరిగిన కొన్ని ఘటనలు తీసుకుని వక్రీకరించి తన శైలిలో అప్రజాస్వామికంగా ఇక్కడ మాట్లాడటం ఎంతో అన్యాయం అధ్యక్షా. దయచేసి ఆలోచించమని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, Madam Speaker, Sri . Ashokgajapathi Raju is calling Sri Y.S. Rajashekar Reddy as 'the so-called Leader'. Is he 'the so-called leader'? What is this Madam? He is the main Hon'ble Leader of the Opposition in this august House. Is this is the way, a Cabinet Minister is bvehaving?

SRI N.NARSIMHAIAH: He is the so-called Minister.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అమ్మా, ఈ హౌస్‌లో మాకు మాట్లాడటానికి హక్కు ఉందా, లేదా? మేము మొదలుపెడితేనే మాకు అడ్డంకులు ఎదురౌతున్నాయి.

MADAM SPEAKER: He is on Point of Order.

**( ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులనుండి అంతరాయం )**

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: మాకు మాట్లాడటానికి అవకాశం ఇస్తారా, లేదా? మాకు మాట్లాడే హక్కు ఉందా, లేదా? First bring the House in order.

SRI P.ASHOKGAJAPATHI RAJU: The Hon'ble Leader of the House followed by the Hon'ble Leader of the Opposition assisted by the Hon'ble Legislative Affairs Minister.............

(interruptions).

Unless the submission of the Chair......

(Interruptions)

Madam Speaker, casting aspersions on the Chair by the Opposition Members is very undemocratic. Madam Speaker, through you I request the Leader of the Opposition to behave in a democratic manner.....

(Interruptions)

Madam Speaker, you know very well. What happened in the Xth, IXth, VIIIth, VIIth, VIth sessions and we are now in the XIth session. The Opposition Members are placing the issues before this august House in an undemocratic way.

**( ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులనుండి అంతరాయం. ఈ దశలో అధికారపక్షం సభ్యులు తమతమ స్థానాలలో నిలబడి అభ్యంతరం తెలియచేస్తున్నారు . అనంతరం కాంగ్రెస్ సభ్యులు కూడా తమతమ సీట్లలో నిలబడి అభ్యంతరం తెలియచేస్తున్నారు.)**

మేడమ్ స్పీకర్: సభ్యులు అందరూ కోఆపరేట్ చేయాలి. అప్పుడే హౌస్‌ను సజావుగా నడవగలదు. **I request all the Members. Pease resume your respective seats.**

డా. పి. శంకరరావు: వారు హౌస్‌ను నడవనీయటంలేదు, వారిని సస్పెండ్ చేయండి

MADAM SPEAKER: Please resume your seats.

**( గౌరవ స్పీకర్ అభ్యర్థనపై అధికారపక్ష మరియు కాంగ్రెస్ శాసనసభ్యులు తమతమ సీట్లలో ఆసీనులయ్యారు )**

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి): మేడమ్ స్పీకర్,.................

.( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండమ్మా.

మేడమ్ స్పీకర్: వారు మాట్లాడినప్పుడు మీ సభ్యులు గొడవ చేస్తున్నారు. మీరు మాట్లాడేప్పుడు వారి సభ్యులు గొడవ చేస్తున్నారు. హౌస్ సజావుగా సాగాలంటే సభ్యులందరూ స్పీకర్‌కు కోఆపరేట్ చేయాలి. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ జి. గోవర్ధన్: అధ్యక్షా,...........

(అంతరాయం)

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా,.........

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: సభ్యులంతా దయచేసి సహకరించండి. ముఖ్యమంత్రిగారూ రిప్లై ఇవ్వండి.

శ్రీ డి. నాగేందర్: లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడవద్దా?

మేడమ్ స్పీకర్: ఎన్నిసార్లు అవకాశం ఇచ్చినా వారు కూర్చుంటున్నారు. వారికి అవకాశం ఇచ్చినప్పుడల్లా మాట్లాడకుండా కూర్చుంటున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: మీరు ముందు హౌస్‌ను ఆర్డర్‌లో తీసుకురండి.

మేడమ్ స్పీకర్: మీరు మాట్లాడితే వారు గొడవ చేస్తున్నారు. వారు మాట్లాడితే మీరు గొడవ చేస్తున్నారు. అందరూ సహకరిస్తే హౌస్ సజావుగా సాగుతుంది.

డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, ఇవాళ.............

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి మేడమ్.

మేడమ్ స్పీకర్: మీరందరూ సహకరిస్తే హౌస్ ఆర్డర్‌లోనే ఉంటుంది నాగేందర్‌గారూ. Please resume your seats.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: మమ్మల్ని మాట్లాడమని అన్నారు, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: నేను మాట్లాడమని చెబుతుంటే మీరు మాట్లాడకుండా ఉంటే నన్ను ఏమిచేయమంటారు? అందరూ సహకరించాలి.

ఉ 9.30

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః – దయచేసి హౌస్‌ను ఆర్డర్‌లోకి తీసుకండి మేడమ్. ఈ హౌస్ ఆర్డర్‌లో లేకపోతే ఏవిధంగా మాట్లాడతారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ తమ్మినేని సీతారాంః– అధ్యక్షా, శాసనసభ గౌరవాన్ని కాపాడవలసిన అవసరం వుంది, కాంగ్రెస్ సభ్యులు మొన్న కూడా ఈ సభను అవమానపరిచే విధంగా బయట మాక్ అసెంబ్లీని నడిపారు.

(ఈదశలో కాంగ్రెస్‌పార్టీ సభ్యులు మూకుమ్మడిగా పోడియంలోకి వచ్చి మాకెందుకు అవకాశం ఇవ్వరని అంటూ గౌరవసభాపతితో వాగ్వివాదానికి దిగారు)

మేడమ్ స్పీకర్ః– దయచేసి వెళ్లి కూర్చోండి, వారు మాట్లాడినపుడు మీరు డిస్టర్బ్ చేస్తారు, మీరు మాట్లాడినపుడు వారు డిస్టర్బ్ చేస్తారు, ఈవిధంగా అయితే సభను ఏవిధంగా నడపాలి? దయచేసి గౌరవసభ్యులందరూ సహకరించాలి. మీరంతా సహకరిస్తే హౌస్ ఆర్డర్‌లో వుంటుంది, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారు, సభాసాంప్రదాయాలను గౌరవించి, పాటిస్తే ఈ గొడవ వుండదు కదా. దయచేసి అందరూ వెళ్లి సీట్లలో కూర్చోండి, మీరందరూ ఛైర్‌కు సహకరించాలి, మీరంతా సహక రిస్తేనే హౌస్ ఆర్డర్‌లోకి వస్తుంది. వాళ్లు మాట్లాడుతున్నపుడు మీరు లేవడం, మీరు మాట్లాడుతున్నపుడు వాళ్లు లేసి మాట్లాడుతుంటే ఏవిధంగా హౌస్ ఆర్డర్‌లో వుంటుంది? మీ లీడర్ మాట్లాడుతుంటే వాళ్లు లేచి ఏదో మాట్లాడడం, అదేవిధంగా వారి లీడర్ మాట్లాడుతుంటే మీరు లేవడం వల్లే హౌస్ ఈవిధంగా ఆర్డర్‌లో లేకుండా పోతోంది. దయచేసి అందరూ సహకరించమని కోరుతున్నాను, ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(పోడియంలో నిలబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు – We want roll back, We want roll back అంటూ నినాదాలు)

హౌస్ ఆర్డర్‌లోకి రావాలంటే దయచేసి అందరూ సహకరించాలి, ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ .

(పోడియంలో నిలబడి వున్న కాంగ్రెస్ సభ్యులనుంచి – '' ప్రజాస్వామ్యం వర్థిల్లాలి, ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి '' అంటూ నినాదాలు )

(ఈ దశలో అధికారపార్టీ సభ్యులు కూడా లేచి నిలబడి –'' రాజశేఖర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి ''అంటూ నినాదాలు చేశారు)

(పోడియంలో అంతవరకు నిలబడివున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు అక్కడే బైఠాయించారు.''చంద్రబాబునాయుడు డౌన్ డౌన్, ముఖ్యమంత్రి డౌన్ డౌన్, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి ''అంటూ నినాదాలు )

(''We demand roll back, We want roll back , ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – ఇది దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం, ప్రజా హక్కులు రక్షించాలి, రాష్ట్ర ప్రజా హక్కులు కాపాడాలి ''అంటూ పోడియంలో బైఠాయింపు చేసిన కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి నినాదాలు)

(అధికార పార్టీ సభ్యులు కూడా తమతమ స్థానాల్లో నిలబడి– రాజశేఖర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి అంటూ నినాదాలు చేశారు.)

(పోడియంలో బైఠాయింపు చేసిన కాంగ్రెస్ సభ్యులనుంచి –'' తెలుగుదేశం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి, ఈ సభా హక్కులను కాపాడాలి, తెలుగుదేశం ప్రభుత్వ నియంతృత్వ ధోరణి నశించాలి'' – అంటూ నినాదాలు)

మేడమ్ స్పీకర్ః– దయచేసి అందరూ కూర్చోండి, మీరంతా ఛైర్‌కు సహకరించాలని కోరుతున్నాను, మీరు సహరిస్తేనే హౌస్ ఆర్డర్‌లోకి వస్తుంది, దయచేసి అందరూ కోఆపరేట్ చేయండి.

శ్రీ వై.రామకృష్ణుడుః– అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతానంటే మాకేవిధమైన అభ్యంతరం లేదు, వారు ఏది మాట్లాడినా మేము వినడానికి సిద్ధంగా వున్నాం, సమాధానం చెప్పడానికి కూడా సిద్ధంగా వున్నాం, అయితే ఒక విషయం అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు ఛైర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు, మూడు మాటలన్నారు, ఓ.కె., అమ్మా, అని సర్‌కాస్టిక్‌గా అన్నారు, అదేవిధంగా స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారనడం ఎంతవరకు సబబో ఒకసారి గమనించవలసిన అవసరం ఉంది, అందుకే ఆయన ఆవిధంగా సర్‌కాస్టిక్‌గా, అభ్యంతరకరంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాం . ఈ సభా సాంప్రదాయాలను, గౌరవాన్ని అందరూ కాపాడవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.
ఉ.9.40

( అంతరాయం )

( పోడియం మరియు వెల్ వద్దనున్న కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులనుంచి'' చంద్రబాబునాయుడు డౌన్‌డౌన్''అని నినాదాలు)

( తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి ''రాజశేఖర్‌రెడ్డిగారు క్షమాపణ చెప్పాలి, క్షమాపణ చెప్పాలి '' అనసాగారు ః

( The Members belonging to Congress Party raised slogan: " We demand roll back.")

( కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి '' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి అని, సి.యం . డౌన్ డౌన్'' అని నినాదాలు )

(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి వై. ఎస్. డౌన్ డౌన్ అని నినాదాలు చేయసాగారు )

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి '' We demand roll back "అని నినాదాలు)

( తెలుగు దేశం పార్టీ సభ్యులనుంచి '' Congress go back , go back , రాజశేఖర రెడ్డిగారు క్షమాపణ చెప్పాలి ''అని నినాదాలు)

మేడమ్ స్పీకర్‌: రాజశేఖరరెడ్డిగారూ, మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

శ్రీ డి. నాగేందర్‌: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిగారు క్షమాపణ చెప్పాలి.......

MADAM SPEAKER: Nagender Garu, you are not a junior Member. You are a senior Member now. It is not advisable. మీరు పోడియం వద్దకు వచ్చి ఆ విధంగా మాట్లాడడం భావ్యమా?

శ్రీ వై. రామకృష్ణుడు: పోడియం వద్దకు వచ్చి స్లోగన్స్ ఇవ్వడం భావ్యం కాదు. క్రిందకు దిగి.......

: అంతరాయం :

( కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి'' పెంచిన విద్యుత్ ఛార్జీలకు హద్దులేదు, ప్రభుత్వానికి బుద్ధి లేదు''అని నినాదాలు )

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వారు 3 పదాలు ఉపయోగించారా లేదా? ఓ. కె. అన్నది, అమ్మా అన్నది, పక్షపాతధోరణి అన్నది ఉపయోగించారా లేదా చెప్పమనండి. చాలా స్పష్టంగా రికార్డులలోఉన్నది. చెప్పమనండి. అప్పుడు ఏమి చేద్దామో, చూద్దాము. వారు అన్నది చెప్పమనండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి'' తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ విధానాలు నశించాలి, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి. We demand roll back" అని నినాదాలు)

మేడమ్ స్పీకర్‌: మీరంతా మీ,మీ సీట్లలో కూర్చోండి, నేను వై. ఎస్. రాజశేఖరరెడ్డిగారికి మైక్ ఇచ్చాను.

DR.Y.S.RAJASEKHARA REDDY: I request our party Members to resume their seats.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాలను చేరుకున్నారు )

ఉ .9.50

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  అధ్యక్షా,  ఇది చట్టసభ.

(అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్యః  అధ్యక్షా, తెలుగు దేశం శాసన సభ్యులను నోళ్లు మూసుకుని కామ్‌గా కూర్చోమని చెప్పండి.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  అధ్యక్షా, ఇది చట్టసభ.  ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా.......

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి 'తెలుసు'  అన్న మాటలు)
(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః  ప్లీజ్  రెజ్యూమ్ యువర్ సీట్స్.

(బెల్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  అధ్యక్షా, ఇది చట్ట సభ ----

(అంతరాయం)
(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి'' ముఖ్యమంత్రి గారూ మీ సభ్యులకు క్రమశిక్షణ నేర్పించండి''
అన్న మాటలు)

(అంతరాయం)

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచి ఆహా, ఆహా అన్న మాటలు)

డా. పి. శంకర రావుః  ఆ సభ్యులు ఎందుకు ఎగతాళి చేస్తున్నారు?

మేడమ్ స్పీకర్ః  ఈ హౌస్‌లో సభ్యులకు ఒక అలవాటైపోయింది.  ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు అపోజిషన్ మెంబర్స్, అదే విధంగా  లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడినప్పుడు రూలింగ్ పార్టీ సభ్యులు లేచి వారు మాట్లాడేదానికి అవకాశం లేకుండా చేయడం అలవాటైపోయింది.  నేను ఒకటే తెలియజేస్తున్నాను.  ముఖ్యమంత్రిగారు మాట్లాడినా, లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడినా ఇరువైపుల నుంచి ఇంటరప్ట్ చేయకుండా ఉంటే అంతా సజావుగా సాగుతుంది.  దయచేసి సభ్యులందరినీ కో ఆపరేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.  అందరూ సహకరిస్తే గొడవ రాదు.

శ్రీ డి. నాగేందర్ః  ఎంత మీరు అల్లరి చేసినా అందరికీ మంత్రి పదవులు రావు.

మేడమ్ స్పీకర్ః ఇలా ఉంటుంది మీ సంప్రదాయం .

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో చట్టాలు చేసుకోవడానికి ప్రత్యేకంగా ఉద్దేశించబడిన సభ. ఈ సభ ద్వారా సక్రమంగా జయపుకోవడానికి మనకు ప్రజాస్వామ్యంలో అవకాశం ఇవ్వబడింది. దయచేసి ఇవ్వాళ మీకు గుర్తుకు తెస్తున్నాను. చట్ట సభలలో మనం బ్రిటిష్ పార్లమెంట్ను ప్రామాణికంగా తీసుకున్నాము. మన దేశానికి సబంధించి మనకు ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏవిధమైన ప్రిసిడెంట్ కాని, రూల్స్ కాని, మరొకటి కాని ఆలోచించుకోవాలంటే – మనం గమనించుకోవాలి. మనం వెంటనే చూసేది భారత పార్లమెంట్. రాజ్యసభ కాని, లోక్సభ కాని అధ్యక్షా గడచిన 53 సంవత్సరాల నుంచి స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజా సమస్యల పట్ల ఒక్కోసారి లోక్సభ 13 రోజులు, 15 రోజులు పూర్తిగా స్థంభించిన పరిస్థితి కొత్త కాదు అని మీకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః మీరు పూర్తి చేయండి రాజశేఖర రెడ్డి గారూ.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఏమైనా ప్రజా సమస్యలను గురించి మాట్లాడేటప్పుడు ఎప్పుడైనా ప్రతిపక్షాలకు, రూలింగ్ పార్టీ వారికి ఆవేశ కావేషాలు పెచ్చరిల్లితే వెంటనే అక్కడ చేసే కార్యక్రమం హౌస్ను అడ్జర్న్ చేస్తారు. హౌస్ను అడ్జర్న్ చేసి కొంత సమయం ఇచ్చి అవసరం అయితే ఫ్లోర్ లీడర్స్ను, పార్లమెంట్ అఫైర్స్ మినిస్టర్ గారిని పిలిచి వయా మీడియా సొల్యూషన్ ఇస్తారు. అధ్యక్షా పార్లమెంటులో నాకు తెలిసి 53 సంవత్సరాల చరిత్రలో ఇంతవరకు ఏ ఒక్క సభ్యుడు నేమ్ కాబడలేదు. ఏ ఒక్క సభ్యుడు ఇంతవరకు సస్పెండ్ చేయబడలేదు. అవసరం వచ్చినప్పుడల్లా స్పీకర్ గారు హౌస్ను అడ్జర్న్ చేసి, ఆవేశాలు తగ్గించే పరిస్థితి మనం రోజూ చూస్తూనే ఉన్నాము. మీరు దయచేసి గమనించండి. పి.వి.నరసింహా రావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కాని, అంతకుముందు రాజీవ్ గాంధీ గారు, ఇందిరాగాంధీ గారు, జవహర్లాల్ నెహ్రూ గారు, లాల్బహదూర్ శాస్త్రి గారు ----

(అంతరాయం)

ఉ.10.00

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడమ్ స్పీకర్,చిన్న క్లారిఫికేషన్ అడుగుతాను.

మేడమ్ స్పీకర్:-వారిని పూర్తి చేయనియ్యండి. తరువాత మీకు అవకాశం ఇస్తాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, చాలా సార్లు పార్లమెంటులో ఈ విధమైన పరిస్థితి వచ్చినప్పుడు , ప్రజాస్వామ్యం గురించి, ప్రజల ముఖ్యమైన సమస్యల గురించి పార్లమెంటులో చర్చ చేయవలసి వచ్చినప్పుడుదానికి సంబంధించిన ఇంప్యాక్ట్ ఎదయినా వస్తే తప్పనిసరిగా లోక్సభ కానీ, రాజ్య సభ కానీ వాయిదా పడడం చూసాము. నాకు తెలిసినంతవరకు 13 రోజులకు వాయిదా పడ్డ పరిస్థితి చూసాము.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

తమరు ఇచ్చిన రూలింగ్‌ను వాళ్లు వయలేట్ చేస్తున్నారు. హౌస్‌ను జరగనివ్వడం లేదు .

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- వారే రూల్స్‌ను అతిక్రమిస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- దయచేసి గమనించండి అధ్యక్షా, ఇంతకు ముందు ఇదే హౌస్‌లో నేను మెంబర్‌గా వున్నప్పుడు స్పీకర్‌గా నారాయణరావుగారు వుండే వారు. ఆయన నాతో స్వయంగా చెప్పడం జరిగింది. ‘ నేను స్పీకర్‌గా వున్నంతవరకు ఏ ఒక్క రోజు ఏ ఒక్క సభ్యుడిని నేమ్ చేయలేదు. ఏ ఒక్క సభ్యుడిని సస్పెండ్ చేయలేదు. అవసరమయినప్పుడు హౌస్‌ను అడ్జర్న్ చేశాను. ఈ విధంగా ఒక మంచి వాతావరణాన్ని నెలకొల్పాను అని నాతో స్వయంగా చెప్పిన విషయాన్ని ఇప్పుడు గుర్తు చేస్తున్నాను.

(అంతరాయం)

ఒక విషయం దయచేసి గమనించండి. మేము మాట్లాడుతున్నప్పుడు సడన్‌గా మాకు సంబంధించిన మైకులు కట్ అయిపోతున్నాయి. అక్కడ నుంచి ఏ మంత్రి లేచినా, శాసన సభా వ్యవహారాల మంత్రి లేచినా ఆ మంత్రులకేమో మైకులు వెడతాయి.

(అధికార పక్షం నుంచి అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- వాస్తవాలు చెబుతూ వుంటే ‘ గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకోవలసినంత అవసరం ఏమి వచ్చిందని అంటున్నాను.

మేడమ్ స్పీకర్:- తమరు త్వరగా ముగించండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- తమరు ఎమి చెప్పేది మాకు వినపడాలి గదా? తమరు చెప్పేది మాకు వినపడితే గదా అమ్మా.

(అంతరాయం)

స్పీకర్‌గారు తమరు చెప్పకపోయినా మాకు ఇచ్చిన మైకులు కట్ అవుతున్నాయి. ఇలా ఎవరు చేస్తున్నారు? ఎందుకు ఈ విధమైన వైఖరి . ఈ హౌస్‌లో పారదర్శకత వున్నదని నిన్న ముఖ్యమంత్రిగారు అన్నారు. జెమినీ టి.వి.కి మొత్తం రిలే చేయించే అవకాశాన్ని లేకపోతే ఇక్కడి టి.వి. ద్వారా రిలే చేయించే అవకాశాన్ని ఏ అసెంబ్లీ యివ్వలేదని, మొట్టమొదటిసారి తెలుగుదేశ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. అంటే ముఖ్యమంత్రిగారు ప్రభుత్వానికి , అసెంబ్లీ నిర్వహణకు ఏ మాత్రం తేడా చూపించడం లేదని నేను మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

మేము మాట్లాడిన మాటలు కూడా వినడానికి కూడా ఓపిక లేకపోతే ఎలా? మేము అమ్మా అని అంటే కూడా తప్పుగా కనపడుతున్నది రూలింగ్ పార్టీ వాళ్లకు. మేము ఓకే అంటే కూడా తప్పుగా కనబడుతున్నది. సభ పక్షపాతంతో నిర్వహించబడుతున్నది. సభను సజావుగా నిర్వహించవలసిన బాధ్యత నూటికి నూరుపాళ్లు వున్నది.

అధికార పక్ష సభ్యులు ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలి.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా,

శ్రీ డి. నాగేందర్:- మాకు కూడా అవకాశం ఇవ్వాలి మేడమ్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- నాగేందర్‌గారు ఒక్క నిమిషం వుండండి . మొన్న మైసూరారెడ్డిగారు ఒకటిన్నర గంట మాట్లాడారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:-వారికి ఏ రూలు క్రింద అవకాశం ఇస్తున్నారు? ఆరుసార్లు ఫ్లోర్ లీడర్ కూర్చున్నారు. ఇదేమి పద్ధతి

మేడమ్ స్పీకర్:- మెంబర్స్ ఎవ్వరయినా అడినప్పుడు అవకాశం ఇవ్వవచ్చు.

శ్రీ టి . దేవేందర్‌గౌడ్:- మైసూరారెడ్డిగారు మాట్లాడిన తరువాత చివరలో ఒక మంచి కథ శనీశ్వరుడికి సంబంధించినది చెప్పారు. మొత్తం ప్రొసీడింగ్ అంతా చెప్పి అయ్యా , ఎక్కడో కైలాసంలో వుండవలసిన ఈశ్వరుడు నాతో పోటీ పెట్టుకుని చివరకు రెండు వారాలలో ఆయనను పట్టుకున్నట్లయితే నాకు ఏదయినా చేయగలుగుతానని చెప్పారని మంచి కథ చెప్పారు. చిట్టచివరగా మరల అదే శని ఈశ్వరుడి దగ్గరకు వచ్చి అయ్యా నేను పట్టుకున్నానని అంటే అందుకు ఈశ్వరుడు నన్ను ఏమీ పట్టలేదు అని చెప్పినప్పుడు నా భయానికి పోయి రెండు వారాలు దాక్కున్నావు గా గదా , నేను సాధించినానని ఆయన చెప్పాడని చెప్పారు. ఈ కాంగ్రెసు శని ఈ హౌస్‌లో ఎప్పుడు వదులుతుందో చెప్పమని చెప్పి అది ఇంకా రెండు వారాల వరకు ఓయమ్మా 16 రోజులు ఈ చర్చ జరిగినా సరే ఇదే విధంగా చేస్తామని చెప్పి రాజశేఖరరెడ్డిగారు పార్లమెంట్‌ను కోట్ చేసకుంటూ చెబుతున్నారు. కాంగ్రెస్ వాళ్ల మెంటల్‌గా ప్రిపేర్ అయి ఇక్కడకు వచ్చారు. ఎట్టి పరిస్థితులలోను ప్రతిరోజు కూడా ఏదో ఒక విధంగా అల్లరి చేయాలని, ఏ సమస్య మీద కూడా ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పనియ్యకుండా చేయాలని చూస్తున్నారు. ఒక వేళ జవాబు చెప్పినట్లయితే పూర్తిగా ఆ విద్యుత్‌లో వున్న సమస్యలు ప్రజానీకానికి తెలుస్తాయి కాబటి అవన్నీ తెలియనీయకుండా ఏదో రకంగా అల్లరి చేయాలని చేస్తున్నారు. వారు ఆత్మాహుతి చేసుకుంటానని, లేకపోతే ఇంకేదో చేస్తానని చెప్పి పెద్ద, పెద్ద మాటలు మాట్లాడి బయటకు వచ్చారు కానీ ఖచ్చితంగా ఏదయినా సరే ఇక్కడ అల్లరి సృష్టించి , తమరిని కూడా ఇందులోకి లాగి, తమరిది పక్షపాత ధోరణి అని మాట్లాడి సమర్థించుకుంటున్నారు. ఆయన తప్పకుండా తమరికి క్షమాపణ చెప్పాలి. ఆ తరువాతనే తమరు ఆయనను మాట్లాడించాలని నేను తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ప్రతిపక్ష సభ్యులు: అధ్యక్షా, వారికి ఏ విధంగా అవకాశం ఇచ్చారు......

మేడమ్ స్పీకర్:- స్పీకర్‌గా నేను అవకాశం ఇవ్వవచ్చు. స్పీకర్‌ను క్వశ్చన్ చేయడానికి వీలు లేదు.

ఉ.10. 10

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి కంటిన్యుయస్ ఇంటరప్షన్స్ )

ప్లీజ్ సిట్ డౌన్ . కూర్చోండి . .. కూర్చోండి .

( కాంగ్రెస్‌పార్టీ స భ్యులు స్పీకర్ పోడియం ముందు గల ఖాళీ స్థలంలో కూర్చున్నారు )

దయచేసి సహకరించండి . సభ్యులందరూ కోఆపరేట్ చేయాలి .

శ్రీ టి. సీతారాం: మేడమ్ స్పీకర్, చిన్న మనవి .

( ఇంటరప్షన్స్ )

మేడమ్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ .

( కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ తమ తమ సీట్లలో కూర్చున్నారు . )

డా. యం .వి . మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. తమ స్థానం పట్ల మాకు గౌరవం వుంది . అదే విధంగా లీడర్ ఆఫ్ ది హౌస్ పట్ల మాకు గౌరవం వుంది . మేము ఎప్పుడూ ఆయనను మాట్లాడనీయకూడదని, ఆయనకు అడ్డంపడాలని అనుకోలేదు .

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

శ్రీ కడియం శ్రీహరి : మేడం స్పీకర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . Let him quote the rule position.

డాక్టర్ యం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు, రామకృష్ణుడు గారు, అశోక గజపతిరాజు గారు , వీరంతా మాట్లాడినప్పుడు ఇక్కడే కూర్చొని విన్నాను . నేను ఎక్కడికీ పోలేదు . I will quote rule position from Kaul and Shekdhar. Mine is an old edition. It is regarding the Floor Leader. I am quoting the subject, Madam.

( ఇంటరప్షన్స్ )

నాకు సపరేట్ బుక్ ఏమీ లేదు . ఇది అడిషన్ నంబర్ మూడు . పేజ్ నంబర్ 114. ఆ పరిజ్ఞానం మీకు వుంటే నాకు అభ్యంతరం లేదు . సబ్జెక్ట్ లీడర్ ఆఫ్ ది హౌస్ గురించి . మాకు లీడర్ ఆఫ్ ది హౌస్ అంటే అత్యంత గౌరవం వుంది. వారు మాట్లాడితే వినాలనే వుంది, లేదని చెప్పడం లేదు. ముఖ్యమంత్రి గారిని పార్లమెంటరీ సాంప్రదాయాలను చూడవలసిందిగా కోరుతున్నాను . పేజ్ నంబర్ 114 లోని తొమ్మిదవ పేరాలో లీడర్‌ఆఫ్ ది హౌస్ గురించి వ్రాసి వుంది .

( అధికార పార్టీ సభ్యుల నుండి నవ్వులు)

మేడమ్ చూడాలని చెబుతున్నాను . ఎందుకు నవ్వుతారు? సాంప్రదాయాలు మీరు కూడా నేర్చుకుంటే బాగుంటుంది . చాలామందికి సాంప్రదాయాలు తెలియకపోవచ్చు . "In his day-to-day activities, the Leader of the House acts as leader of his party, but at times he acts as the spokesman and representative of the whole House."

( ఇంటరప్షన్స్ )

వారికి ఇంగ్లీష్ రాకపోతే నేనేమీ చేయలేను. "The responsibility of the Leader of the House is not only...

(ఇంటరప్షన్స్)

వారు ఓపిగ్గా వింటే మంచిది . లీడర్ ఆఫ్ ది హౌస్‌కు సలహా చెబుతున్నాను. అప్పుడప్పుడు సలహాలు అడుగుతూ వుంటారు . పాటిస్తారేమోనని చెబుతున్నాను . లేనట్లయితే నాకు సలహాలు యివ్వవలసిన అవసరం లేదు . "The responsibility of the Leader of the House is not only to the Government and its supporters in the House, but to the opposition and the House as a whole. He maintains liaison between the Government and the opposition groups in the House. He is the guardian of the legitimate rights of the opposition as well as those of the Government. At such times he should be among the foremost champions of the rights of the House as a whole and see that the House is not denied, despite pressure from any quarter, its rightful opportunities.

"His foremost duty is to assist the Speaker in the conduct of the business. He should be at all times prepared to intervene in the discussion, respond to the demands of opposition in the matter of giving opportrunity for debate, fixing time and dates for a discussion, control of unruly behaviour of members and help the Speaker in arriving at decision in regard to the matter before the House."
కానీ ఈ దినం జరుగుతున్నది ఏమిటి? మాకు హక్కులు వున్నాయా, లేవా అని అడుగుతున్నాను .

( ఇంటరప్షన్స్ )

జెమినీ టివిగురించి మేము మాట్లాడుతున్నప్పుడు మా మైక్స్ కట్ చేశారు . కావాలంటే రికార్డ్సు ప్లే చేసి చూడండి . చట్టసభల్లో ప్రతిపక్షానికి జవాబు చెప్పవలసిన బాధ్యత రూలింగ్ పార్టీకి వుంది . ప్రతి పక్షానికి జవాబు చెప్పే హక్కు లేదు . ఇతర రాష్ట్రాల సమస్యలు, ఎక్కడెక్కడి సమాచారమో తెచ్చి , వాస్తవదూరమైన మాటలు మాట్లాడినప్పుడు ఇంటరప్షన్స్ వచ్చాయే తప్ప మిగతా సమయాల్లో యింటరప్షన్స్ రాలేదు . విద్యుచ్ఛక్తి ఛార్జెస్ పెరుగుదలకు సంబంధించి వారు సమాధానం చెప్పివుంటే సరిపోయేది . మేము రోల్ బ్యాక్ గురించి అడిగాము . వారు రోల్ బ్యాక్ గురించి తప్ప అన్ని విషయాలను గురించి చెప్పారు . ఇతర రాష్ట్రాలను గురించి, ఇతర ప్రాంతాలను గురించి పోలుస్తూ వుంటే , మరొక సభలో జరిగిన వాటితో పోలుస్తూ వుంటే, ఇక్కడ చర్చ చేయండి అని అన్నామే తప్ప మరొకటి కాదు. లీడర్ ఆఫ్ ది హౌస్ బాధ్యతగా ప్రవర్తించాలి. కానీ వారు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారు. దాని విషయం అడుగుతున్నాము . మా సాంప్రదాయాలను, హక్కులను పరిరక్షించవలసిందిగా అడుగుతున్నాము . హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు లేచి వారు సాంప్రదాయాలను గురించి పాటించవలసిన హక్కులను గురించి చెప్పారు . రామకృష్ణుడు గారు, అశోకగజపతిరాజు గారు యిద్దరూ చెప్పారు . పుస్తకాల్లో వున్న విషయాలు మాకు కూడా తెలుసు . మా హక్కుల పరిరక్షణ కొరకు మేము పోరాటం చేయవలసి వున్నది . హక్కుల పరిరక్షణ కోసం యిదే హౌస్‌లో వారు కూడా పోరాటం చేశారు .

ఉ.10.20

మొన్న కూడా స్లోగన్సు ఇచ్చారు. కాని మమ్మల్ని మాత్రం సస్పెండు చేశారు. ఇది భావ్యమా? న్యాయమా అని లీడర్ ఆఫ్ ద హౌసును అడుగుతున్నాను, మిమ్మల్ని కాదు. దానికి అంత కోపమెందుకు? మంత్రులుగా ఉన్నారు. నేను రూల్సు కోట్ చేశాను, కౌల్ అండ్ షక్దర్ గురించి, పార్లమెంట్ సాంప్రదాయాల గురించి, లీడర్ ఆఫ్ ద హౌసు గురించి చెప్పాను, సభాపతి ఎట్లా రెస్క్యూకి రావాలో చెప్పాను. అది ఆలోచించకుండా జవాబు చెప్పాలని మంత్రులే ఈ మాదిరి అరిస్తే, కేకలు వేస్తే న్యాయమెంతో చెప్పండి. అధికారంలో ఉన్నాక చట్టసభలో బాధలు, ఇబ్బందులూ ఉంటాయి, ప్రశ్నించేవారుంటారు. సమాధానాలు చెప్పుకోవాలి గాని ఇట్లా మాట్లాడటం సమంజసమా?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డి గారు లీడర్ ఆఫ్ ద హౌస్ యొక్క విధుల గురించి చాలా సుస్పష్టంగా చదవడం జరిగింది. కౌల్ అండ్ షక్దర్‌లో రూల్సు గాని, రాజ్యాంగంలో గాని మెంబర్సు యొక్క ప్రివిలేజెస్, విధులు, అదే విధంగా లీడర్ ఆఫ్ ద అపోజిషన్, లీడర్ ఆఫ్ ద హౌస్, స్పీకరు గారు, డెప్యూటీ స్పీకరు గారు, అలాగే ఈ హౌసులో వుండే ప్రతి మెంబరు యొక్క ప్రవర్తన ఎట్లా ఉండాలో అనేది మనం రూల్సు చేసుకున్నాం . ఇవి రాజ్యాంగంలో ఉన్నాయి, అదే విధంగా కౌల్ అండ్ షక్దర్ లో కూడా ఉన్నాయి. మైసూరా రెడ్డి గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. లెజిటిమేట్ రైట్సు ఏవైతే ఉన్నాయో, వాటిని కాపాడుకోవలసిన బాధ్యత తమ మీదా ఉంది, లీడర్ ఆఫ్ ద హౌసు మీద కూడా ఉంది. లెజిటిమేట్ రైట్సు గురించి వారు కూడా పోరాడుతున్నారా ఈ నాలుగు రోజుల నుంచీ – అన్నది ప్రశ్న. I want to refer to the Constitution. దానిలో సుస్పష్టంగా మన హక్కుల గురించి, ప్రివిలేజెస్ గురించి చెప్పబడింది. Article 194{1}: " Subject to the provisions of this Constitution and to the rules and standing orders regulating the procedure of the legislature, there shall be freedom of speech in the legislature of every State."

అందుచేత మనకు freedom of speech ఉందని మనమందరం అనుకుంటున్నాం, ఉంది కూడా. కాని, subject to the conditions of the Constitutional procedures, rules and standing orders ఇవన్నీ మనం ఫాలో కావలసిన అవసరం ఉంది. మనం రూల్సు ఏం తయారు చేసుకున్నాం? It is dealing with the code of conduct. You have violated all these rules. You have violated the Constitutional provisions. You have violated the Kaul and Shekdhar. లెజిటిమేట్ రైట్సు గురించి మీరు మాట్లాడుతున్నారు. లెజిటిమేట్ రైట్సు గురించి లెజిటిమేట్‌గా అడగండి. తప్పకుండా అందరూ రక్షిస్తారు. ఛైర్ కూడా రక్షిస్తారు. లెజిటిమేట్ రైట్సు గురించి ఇల్లెజిటిమేట్‌గా చేస్తే ఎవరూ రక్షించలేరు. ఛెయిర్‌ని అవమానపరుస్తున్నారు. అక్కడ మాక్ అసెంబ్లీగా పెట్టి మాకరీగా అవమానపరుస్తున్నారు. ఛెయిర్‌ను అనకూడని పదాలతో అన్న సందర్భాలున్నాయి. ఇవన్నీ లెజిటిమేట్ రైట్సు అనుకుంటున్నారా వారు? బహుశా మైసూరారెడ్డి గారనుకుంటే అది చాలా తప్పు అవుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, కానిస్టిట్యూషను గురించి చెబుతున్నారు. కాని శ్రీపాదరావు గారి రూములోనే మాక్ అసెంబ్లీని నిర్వహించలేదా ఆనాడు?

మేడమ్ స్పీకర్ :- మైసూరారెడ్డి గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మిత్రులు మైసూరారెడ్డి గారు చాలా ఎలాబొరేట్‌గా చెప్పారు లెజిటిమేట్ రైట్సు గురించి. అదే మాదిరిగా సభ గౌరవాన్ని గురించి చాలా విషయాలు మాట్లాడేరు. ఈ రోజు కౌల్ అండ్ షక్దర్ రూల్సు కాపాడాలన్నా, సభ్యుల హక్కులు కాపాడాలన్నా, సభ హక్కులు కాపాడాలన్నా స్పీకరు గారే కాపాడాలి. లీడర్ ఆఫ్ ద హౌస్

సహకరిస్తున్నారు. మాట్లాడటానికి లేస్తేనే ప్రతి రెండు నిముషాలకు మాట్లాడనీయకుండా 'సర్కాస్టిక్ ' గా చేస్తున్నారు. మూడు రోజుల నుంచి ఎలా చేస్తున్నారు? ఈ హౌసులో ఎప్పుడూ జరగని విధంగా ప్రవర్తిస్తున్నారు. కించపరిచే విధంగా చేస్తున్నారు.

(అంతరాయం)

మాట్లాడుతూ వుంటే రన్నింగ్ కామెంటరీ చేస్తే ఎలా?

డా. వై .ఎస్ . రాజశేఖరరెడ్డి :- నోరుమూసుకోమని కూడా అనొచ్చా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- లీడర్‌కి వినే ఓపిక ఉండాలి. మీరు అవర్స్ టుగెదర్ మాట్లాడితే విన్నాం . ఓపిక లేకపోతే ఎట్లా? మనం ఆలోచిస్తే, ఈ హౌసులో చూస్తున్నాం . మైసూరారెడ్డి గారు చెప్పింది వాస్తవం . ఒకప్పుడు ఆవేశాలు వస్తాయి. ఆవేశాలు కూల్ చేసుకుంటూ, మనం సభ సాంప్రదాయాలు గౌరవించి, సత్ సంప్రదాయాలు నెలకొల్పాలి. ఈ హౌసులో మీరున్నారు, మేమున్నాము. మీరందరూ మాట్లాడుతున్నారు, అపోజిషన్ లీడర్ మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడుతూ, 'సర్‌కాస్టిక్' గా 'అమ్మా' అంటే మాకు అబ్జెక్షన్ లేదు. There is a respect. 'ఏమ్మా' అని అంటే మనం ఎక్కడికి పోతున్నాం . 'అధ్యక్షా' అనొచ్చు, 'మేడం స్పీకర్ ' అనొచ్చు. మీకు ఇష్టం లేకపోతే చాలా సర్‌కాస్టిక్‌గా ...

(అంతరాయం)

మైసూరారెడ్డి గారూ గౌరవం నేర్పించండి, మీ వాళ్లకి చెప్పండి.

'అమ్మా', 'ఏమ్మా' అన్నీ గౌరవమే? వాడే పదాలన్నీ గౌరవమే? వాడే పదాలను బట్టి గౌరవం ఉంటుంది. సందర్భాన్ని బట్టి సంబోధించడం ఉంటుంది.

(అంతరాయం)

వినవయ్యా, కూర్చోండి,..... మైసూరారెడ్డి గారూ, మీరిన్ని చెబుతున్నారు, మీ మెంబర్సుకు చెప్పండి. బాధ్యతగా పదాలు వాడేటప్పుడు , ఏ సందర్భంలో వాడుతున్నామనేది చాలా ముఖ్యం . '' అమ్మా, మీకు ఆ పక్కే కనిపిస్తుంది గాని, మావైపు కూడా చూడండి. ఇంత పక్షపాతమా? పక్షపాతమని చాలా స్పష్టంగా తెలుస్తోంది'' ఈ విధంగా మాట్లాడి, ఈరోజు సభ హక్కులు కాపాడవలసినది అధ్యక్ష స్థానం అంటే మరి, అధ్యక్ష స్థానం అంటే గౌరవం లేదు, ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదు. రౌడీయిజంతో చేయాలనుకుంటున్నారు. అందుకనే అందరు సభ్యులూ అడిగేది ఏమిటంటే, ఈరోజు సభ సంప్రదాయాల గురించి మీరు మాట్లాడుతున్నారు, హౌసు అడ్జర్నుచేయడం , అదే విధంగా 13 రోజులు పార్లమెంటును స్టాల్ చేయడం వంటివి చేశారు. మేము ఈ హౌసును శాశ్వతంగా స్టాల్ చేస్తామని ప్రతిపక్ష నాయకుడే స్వయంగా రికార్డుల్లో మాట్లాడితే, దానికంటే భయంకరమైన పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. ఈ రోజు చూస్తే, స్పీకరు గారిని అడిగేరు, మాకు మాట్లాడే హక్కుందా , తేల్చండి అని అడిగేరు. అంటే వారొక్కరికే హక్కుందా? ఈ హౌసులో ఇంకెవరికీ హక్కు లేదా? రెండున్నర గంటలు ప్రతిపక్షనాయకులు మాట్లాడి, 5 గంటలు మీరు మాట్లాడేక, వినే ఓపిక లేకుండా, నేను సమాధానం చెప్పడానికి కూడా అవకాశం లేకుండా మీరు మాట్లాడే పరిస్థితికి వచ్చింది. మాక్ అసెంబ్లీలో అయితే స్పీకరును కించపరిచే విధంగా, మీరు కావాలని

అగౌరవపరచి, పవిత్రమైన స్థానాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారు. నేను చెబుతున్నాను, ఈ సభను ఏ విధంగా నడుపుకోవాలో అనేది సభ్యులందరూ డిస్కస్ చేయాల్సిన అవసరం ఉంది. అన్ని హక్కులూ పరిరక్షించుకోవాలి. స్పీకరు స్థానాన్ని గౌరవించాలి. అవసరమైతే అడ్జర్న్ చేయండి, మీ రూములో పిలిపించండి. ఎవరేవిధంగా మాట్లాడేరో రికార్డులు పరిశీలించి, మీరు నిర్ణయాలు తీసుకోండి. మమ్మల్ని అంటే మేము డిఫెండు చేసుకోగలుగుతాము. ప్రతిపక్ష సభ్యులు ఏమైనా అంటే, సభ్యులెవరినైనా క్రిటిసైజ్ చేస్తే ప్రెస్‌కి పోతాం, మెంబర్సు డిఫెండు చేసుకోగలుగుతాము. అధ్యక్ష స్థానాన్ని కించపరిస్తే మీరు డిఫెండ్ చేసుకునే పరిస్థితి లేదు. అందుకనే నేను కోరుతున్నాను, మిమ్ములను, ఆ స్థానాన్ని గౌరవించవలసిన బాధ్యత అందరి మీద ఉంది. ఎవరిని అగౌరవపరచినా ఈ శాసనసభలో మంచిది కాదు. మైసూరారెడ్డి గారూ ఒక పథకం ప్రకారం మీరొచ్చారు. ఎట్టి పరిస్థితులలోనూ అసెంబ్లీ జరగనివ్వరాదని, అవసరమైతే హింసని కూడా క్రియేట్ చేయాలని మీరు అనుకుంటున్నారు. కాని మీరు ఎంత రెచ్చగొట్టినా సరే మేము రెచ్చిపోయే పరిస్థితి లేదు. ప్రజలు వాచ్ చేస్తున్నారు. ప్రజలకు వదలిపెడుతున్నాం . మీరు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోమని మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మేడమ్ గారూ, మిమ్మల్ని నేను 'అమ్మా' అని పిలిస్తే కూడా ఏదో బూతు పదం మాట్లాడినట్లు అంటున్నారు. పుట్టిన బిడ్డ నోటి వెంట మొట్టమొదటగా వచ్చేది 'అమ్మ' అనే పదం .
ఉ.10.30

పుట్టిన బిడ్డ నోటి నుండి మొట్టమొదట వచ్చే మాట అమ్మ . అంతెందుకు ? ఇప్పుడే మన అందరి కళ్లముందే కొండా సురేఖను పట్టుకొని ఏయ్ , కూర్చో అని ముఖ్యమంత్రి అంటే అది మంచిమాటా ? అలాగే మిమ్ములను అమ్మా అని పిలిస్తే గౌరవప్రదమయిన మాట కాదా? చెప్పాలని కోరుతున్నాను .

( అంతరాయం )

రికార్డులు చూడండి . మా సభ్యురాలిని .. .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : వారు వెనుక ఉన్న సభ్యులను కూర్చోమని చెప్పాను గానీ, కొండా సురేఖగారిని నేను ఏమి అనలేదు . ఎప్పుడూ అనదలచలేదు . మైసూరా రెడ్డిగారిని పిలిచాను తప్ప అసెంబ్లీలో జరగని విషయాలు జరిగినట్లు క్రియేట్ చేయడం, అనడం ఆయన హుందాతనానికి మంచిది కాదు. లేనిపోని రాజకీయ లబ్ధి ప్రయోజనం కోసం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు . నేను సురేఖగారిని ఏమి అనలేదు . నేను అననిదానిని అన్నానని చెప్పడంభావ్యం కాదని అపోజిషన్ పార్టీవారికి తెలియజేస్తున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఆయన ఏయ్, కూర్చో , అనలేదని అన్నారు . ఈ హౌస్ ఎడ్జర్న్ చేద్దాము . రికార్డులు చూద్దాము. టివి కెమెరాలు, క్యాసెట్లు విందాము. ఇది ఒకటే కాదు . నిన్న కూడా రెచ్చగొట్టేవిధంగా నోరు మూసుకొని కూర్చోమన్నాడా లేదా ? పిచ్చాళ్లు అన్నాడా లేదా ముఖ్యమంత్రిగారు ? అది కూడా చూద్దాము . రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఆస్తులు దోపిడీ అవుతుంటే నీ అబ్బిడి సొత్తా అన్న మాట కూడా వాస్తవమే . కాదని అనడం లేదు . నీ అబ్బిడి సొత్తా అనే పదం ఈ రాష్ట్రంలో పాప్యులరైజ్ చేసింది నటరత్న నందమూరి తారక రామారావు అనే విషయం కూడా అవునా కాదా అనేది చూద్దాము. '' కుక్కమూతి పిందెలు'' అనే మాట, '' మీ అబ్బిడి సొత్తా'' అనే మాట పాప్యులరైజ్ చేసింది ఆయనే . ఈ విషయం కూడా చూద్దాము. దయచేసి హౌస్‌ను ఎడ్జర్న్ చేయండి . ఇది కూడా చూద్దాము మూడు రోజుల క్రితం మేము స్లోగన్స్ చేశామని మమ్ములను సస్పెండ్ చేశారు . వాళ్లు స్లోగన్స్ చేశారా లేదా ? స్పీకర్‌గారిని అగౌరవపరిచామని అంటున్నారు . ఇదే సీట్లో

ఇంతకుముందు శ్రీ ఆలపాటి ధర్మారావుగారు డెప్యూటీ స్పీకరుగా కూర్చున్నపుడు, ఆయనను కుదేశారు . ఆయనను ఆల్మోస్ట్ కొట్టినంత పనిచేశారు . అది మర్చిపోయారా ? అప్పుడు ముఖ్యమంత్రిగారు, ఈ అశోక గజపతి రాజుగారు వాళ్ల సభ్యులతో పాటు లేరా ? మాక్ అసెంబ్లీ మేము పెట్టామని మా మీద విరుచుకుపడుతున్నారే ? శ్రీపాదరావు గారు స్పీకరుగా వుండగా, ఇదే అసెంబ్లీ ఆవరణలో బయట లాబీలలో మీ తెలుగుదేశం పార్టీవాళ్లు చేయలేదా ? '' నీవు నేర్పిన విద్యయే నీరజ క్ష'' తప్ప మరొకటి కానే కాదు . నేను చెప్పడం ఇంకా పూర్తి కాలేదండీ . మేము చెప్పడం పూర్తి కాకముందే మా మైక్ ఆగిపోతుంది . ఈ హౌస్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుంది అంటే దానికి ఇదే కారణం . మేము మాట్లాడుతుంటే మాకు తెలియకుండానే మా మైకులు ఆగిపోతాయి . ఎప్పుడయినా గానీ మీరు పర్మిషన్ ఇచ్చినా మైక్‌లు కట్ అవుతాయి .

అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో సంపూర్ణమయిన నమ్మకం, విశ్వాసం మాకు వుంది ప్రజాసమస్యల తీవ్రత ఆవిధంగా ఉంది కాబట్టి మేము ఆ సమస్యల తీవ్రతను బట్టి మాకు జవాబు కావాలని కోరుతున్నాము . మేము ప్రతిపక్ష పార్టీలకు చెందినవాళ్లం . అపోజిషన్ గురించి మాట్లాడుతూ నిన్న అశోక గజపతిరాజుగారు ది సో కాల్డ్ అపోజిషన్ అని అనడం జరిగింది . నేను కూడా సో కాల్డ్ సిఎం అంటే ఎలా వుంటుందో ఆలోచించండి . సో కాల్డ్ ముఖ్యమంత్రి అని నేను అంటూ కేవలం 31 శాతం వోట్లతో అధికారంలోకి వచ్చారు కాంగ్రెస్‌పార్టీకి 43 శాతం వచ్చినా మేము అధికారంలోకి రాలేకపోయాము అని కూడా మాకు బాధగా లేదు అని చెప్పడం జరిగింది . ఆయన సో కాల్డ్ ముఖ్యమంత్రి కాడా ? అశోక గజపతి రాజుగారు సో కాల్డ్ అపోజిషన్ లీడర్ అంటే, మాకు ఒకచట్టం వారికి ఒకచట్టం ఇదేమిటి ? మొన్న ఇంద్రసేనా రెడ్డిగారు చాలా ఎథిక్స్ , కోడ్స్, కాండక్ట్ అవీ ఇవీ ఎన్నో చాలా గట్టిగా చెప్పారు . మొన్న ముంబయిలో . . .

మేడమ్ స్పీకర్ ః ఇక్కడ సభలో జరిగిన దానిగురించి చెప్పండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః ఇది జరిగి ఇంకా నెలరోజులు కూడా కాలేదు . బాల్‌ధాకరే అనేవ్యక్తిని చట్టం ప్రకారం అరెస్ట్ చేయాలని ప్రయత్నం చేశారు . కేవలం ఒక వ్యక్తికోసం , అసెంబ్లీ స్పీకర్‌ను ఛైర్‌తో సహా క్రింద పడవేశారు . కుర్చీలు విరగ్గొట్టారు . మైకులు విరగ్గొట్టారు ,ఆరోజు అప్రజాస్వామ్యం ఈయనకు కనిపించలేదా ? ఆరోజు ముంబయిలో జరిగిన విషయం ఇంద్ర సేనా రెడ్డిగారు ఎందుకు ఖండించలేదు ? దయచేసి గమనించండి . ఆవేశకావేశాలు బాగా రెచ్చిపోయి సభ్యులను నోరుమూసుకో అని ముఖ్యమంత్రిగారు అనే పరిస్థితి వచ్చింది . తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు ఏవిధంగా అరిచినా అక్కడ కూర్చున్న మంత్రులు కూడా ఎంకరేజ్ చేస్తున్నారు . మంత్రులు రెచ్చగొడుతున్నారు. రెచ్చగొడుతున్న పరిస్థితిలో, ఆవేశకావేశాలు బాగా పెరిగిపోయిన పరిస్థితిలో మీరేమోప్రిస్టేజిగా తీసుకొంటున్నారు . అవసరం అయితే సభ్యులను సస్పెండ్ చేస్తాను గానీ హౌస్‌ను ఎడ్జర్న్ చేయను అని మీరు ప్రిస్టేజిగా భావిస్తున్నారు . మాకేమీ అభ్యంతరం లేదు . మీరు అలాగే చేయండి , మరి ఆవేశకావేశాలతో రెచ్చిపోయిన సభ్యులు, ఈ పరిస్థితిలో హౌస్‌ను ఎడ్జర్న్ చేయకుండా ఉన్నప్పుడు అక్కడి వైపు నుండి ముఖ్యమంత్రిగారు, తెలుగుదేశం సభ్యులు, నిన్న ముత్యంరెడ్డిగారు నోముల నర్సింహయ్య గారిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు, దయచేసి ఇంకా రెచ్చగొట్టే పరిస్థితి చేయవద్దు . ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పరిస్థితులు కాదు మాకు చెప్పవలసింది . ఈ రాష్ట్రానికి సంబంధించిన పరిస్థితులు . కరువుతో ప్రజలు విపరీతంగా కష్టపడుతున్నారు . అసలే కరువు, ఆపై విద్యుత్ బరువు అంటే మోయలేకుండా వున్నాము.. దయచేసి ముఖ్యమంత్రిగారు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పమనండి . దాని తరువాత వారు ఎంతసేపు కావాలంటే అంతసేపు మాట్లాడమని చెప్పండి పూర్తిగా కోపరేట్ చేస్తాము. ఆవేశ కావేశాలు పూర్తిగా రెచ్చిపోయాయి కాబట్టి దయచేసి ఆ ఒక్క విషయం చెప్పమనండి . మిగిలిన విషయాలు ఏమయినా చేద్దాము . అంతకంటే ముందు రికార్డులు చూద్దాము . సురేఖను ఆయన ఏయ్ కూర్చోమన్నాడా లేదా ? అలాగే నిన్నజరిగిన చర్చలు కూడా రికార్డులలో చూద్దాము . అంతవరకు హౌస్ ఎడ్జర్న్‌చేసి రికార్డులు చూచి ఎవరు తప్పులు మాట్లాడారో దయచేసి తెలపాలని కోరుతున్నాను ఇది నా సలహా మాత్రమే . అవతల మీ ఇష్టం .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ఈ హౌస్‌లో మాట్లాడేప్పుడు సభా సంద్రాయం ప్రకారం హౌస్‌లో వున్న ఛైర్‌కు మనం ప్రాధాన్యత ఇచ్చి, గౌరవం ఇచ్చి మాట్లాడాలి అక్కడ వున్న ఛైర్‌లో కూర్చున్నవారు ఈరోజు ఇండివిడ్యుయల్‌గా ప్రతిభాభారతి గారు కాదు . ఇది ఒక సంస్థ . దీనికి మనం గౌరవం ఇవ్వాలి . మన ం రూల్స్ పెట్టుకొన్నపుడు అవి ఇద్దరికీ వుండాలి . అక్కడివారు ఇటువైపు రావచ్చు , ఇక్కడివారు అటువైపు పోవచ్చు . కాబట్టి .. రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతున్నపుడు అక్కడివారు అరుస్తుంటే, అరవవద్దని, ఇప్పుడు నేను మాట్లాడుతుంటే ఇక్కడివారు అరుసున్నారు. ఇది వారి సంప్రదాయం . నేనేమీ చెప్పను సంస్థకు గౌరవం చూపాలి . మనం సంబోధించే అధ్యక్ష స్థానాన్ని గౌరవించాలి .

ఉ .10.40

ఒక హోటల్‌కి వెళ్లాము. అక్కడున్న ఓనర్‌ని ఒక విషయం అడిగినప్పుడు నేను కాదు, సీట్లో సేఠ్ ఉంటాడు, ఆయనను అడగమన్నారు. తీరా ఆ సీట్లో ఉన్నది ఎవరోకాదు, ఆయన కొడుకే. కాని మేము అడిగినప్పుడు అతను నా కొడుకుఅని చెప్పలేదు. అక్కడ సీట్లో ఉన్నాడని చూపించాడు. ఈనాడు అక్కడ కూర్చున్నది ప్రతిభా భారతిగారు. ఆవిడ మహిళ కాబట్టి 'అమ్మా' అని పిలవవచ్చు. అమ్మాఅని ఎందుకు పిలవాలి అక్కాఅని పిలవవచ్చు, ఆడవారిని పిలవడానికి గౌరవంగా అనేకొపదాలున్నాయి. అన్నీ పిలవవచ్చు. ఇది ఇన్‌స్టిట్యూషన్,పిలవడానికి పద్ధతి ఉంది. కొన్ని పదాలు చెప్పలేము. నాయనని నాయనాఅని పిలవవచ్చు. లేదా అమ్మకి హస్‌బెండ్‌అని పిలవవచ్చు. కాదా? అది మాత్రమే తప్పు అవుతుందా? మనం మాట్లాడే భాష అవతలివారిని గౌరవించే విధంగా ఉండాలి. భాష అనేది మనం బిహేవ్‌చేసే ఆ గొంతు,కళ్లు, చేతులు అన్నీకూడా కౌంట్ అవుతాయి. ఇక్కడ అమ్మా అన్నాను, కరెక్ట్ పదంఅని అంటే, ఈనాడు అమ్మాఅని అన్నవారే రేపు ఇంకెన్నో అనవచ్చు. ఇంకొకరు ఇంకొకటి అనవచ్చు. As a institution one must give respect. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆ పదాలు రికార్డ్‌లోకి పోవద్దుఅని చెప్పాను. వాటిని రికార్డ్స్ నుండి తొలగించండిలేదా వారిని ఆ పదాలను విత్‌డ్రా చేసుకోమనండి. ఇక్కడుండే ఛెయిర్‌ని పక్షపాత ,దోరణి అని అంటే మనం ముందు ముందు ఈ సభను ప్రాపర్‌గా నడుపుకోవడానికి ఇబ్బంది అవుతుంది. వారు గేమ్ రూల్స్ గురించి అన్నారు. నిన్న మొన్న మాట్లాడేటప్పుడు వేరే రాష్ట్రాలతో పోల్చవద్దు, మన సంగతి మనం చూద్దాము. ఈ అసెంబ్లీలో ఉన్నవారు నిర్ణయం చేసుకోవడం, ఈప్రభుత్వం ఎలా నడవాలి ఇవన్నీ మనం మాట్లాడుతున్నాము. దీని ప్రకారంగా మనం నడవాలి. ఈరోజు వచ్చేసరికి ఇంద్రసేనారెడ్డిగారు ఫలానా దగ్గర ఏమయిందని అంటే గత 50 సంవత్సరాలు అనేక రాష్ట్రాలలో కాళ్లూ, చేతులూ విరగొట్టుకున్నవారున్నారు. ఎక్కడెక్కడ ఏ రకమయిన సాంప్రదాయాలు సృష్టించారో అంతా తెలియజేశారు. ఇప్పుడు క్రొత్తగా వచ్చింది కాదు. రాజశేఖరరెడ్డిగారి సొంత సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే , ఈ హౌస్‌లో ఇటువంటి సంఘటనలు లేకుండా ఉండాలని ఎథిక్స్ కమిటీని వేసారు. ఈ వెల్‌లోకి రావాలా వద్దా, పేపర్లు చింపాలావద్దా, బ్యాడ్జీలు పెట్టుకోవాలా వద్దా, ఇవతలివారికి ఇబ్బంది కలిగించే పనులు చేయాలావద్దా,ఏమి చేయాలి, ఏమి చేయవద్దు ఇవన్నిటికి సంబంధించి ఈ కమిటిని పెట్టుకున్నాము.

( శ్రీ డి.నాగేందర్‌చే అంతరాయం)

ఈ విధంగా ప్రక్కనకూర్చొని కామెంట్ చేసేవారికి సంబంధించి కూడా కమిటిలో ఉంది. నాగేందర్‌గారికి కమిటీ గురించి తెలుసు, అయినా ఎలా నడచుకోవాలో వారికి తెలియదు.

మేడమ్ స్పీకర్: ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు మరొక సభ్యుడులేచిరన్నింగ్ కామెంటరి చేయడం భావ్యమా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : స్వార్ధంతో,దౌర్జన్యంతో ఈ సభను తప్పు దోవ పట్టించాలని, స్తంభింపచేయాలని బయటే నిర్ణయం తీసుకొని ఇక్కడకు వచ్చే వారికి సంబంధించి కూడా ఎథిక్స్ కమిటీలో తెలిపారు. అందుకుగాను ఈ రూల్స్‌ని పాటించాలని మనకు మనకు అనుకున్నాము.ఈనాడు ఇక్కడికి వచ్చిన తరువాత ఆ రూల్స్ అన్నీ ఎక్కడకి పోతాయిలే , మా పబ్బం గడిస్తే మంచిదనే పద్ధతి మంచిదికాదు. వీరి సంస్కృతి గురించి చెప్పాలంటే చాలా ఉంది. తమిళనాడులో, మిగతా చోట్ల వారు ఏ విధంగా మనుషులను కొట్టినారో, ఏ విధంగా ఇంజూరీస్ చేసారో , బట్టలు ఏ విధంగా చింపారో ఆ సంస్కృతిని వారి వద్ద నుండి నేను నేర్చుకోవలసిన అవసరం లేదు. మొన్నటి నుండి అంతా చూస్తున్నారు, వెల్‌లో వచ్చి అబ్‌స్ట్రక్షన్స్ చేస్తున్నవారున్నారు. వారిపై మీరు చర్యలు తీసుకోవాలి. మార్షల్స్ వీరిని బయటకు పంపించినప్పుడు మరలా వచ్చి కర్టన్స్‌ని గుంజేసారు. స్పీకర్స్‌ని విరిచేసారు. మీరు ఏదో ఒక ఫర్మ్‌గా లేనట్లయితే రాబోయే 4 సంవత్సరాలలో ఈ సభ నడవడం కష్టం అవుతుంది. ఇక్కడే కాదు, బయట ఈ సభ గురించి, ఛెయిర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. బయటి ప్రెమిసెస్‌లో దారుణాలు చేసారు. సభ లేనప్పుడు దారుణాలు చేసారు. కాబట్టి ఏదో పద్ధతి పాటించి ఫర్మ్‌గా లేకుంటే సభని కంట్రోల్ చేయకపోతే రాష్ట్రంలోని ప్రజలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి అవకాశం లేకుండా పోతుంది. ఇప్పటికే మా సభ్యుల క్వశ్చన్ హవర్, జీర్ హవర్ క్యాన్సిల్ అయింది. బయట ఉన్న రైతులంతా ఇబ్బంది పడుతున్నారు. చెఱకు రైతులకి బకాయిలు ఉన్నాయి. ఇబ్బంది పడుతున్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ ఇబ్బందులు పడుతున్నారు. జీరో అవర్‌లో ఇవన్నీ మాట్లాడదామంటే అవకాశం లేదు. ప్రభుత్వానికి చెప్పాము. మా సభ్యులు చెప్పారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు అధికంగా ఉన్నాయి. దానిని తగ్గించమనండి. అందులోజరిగే దుబారాను అరికట్టమనండి. ట్రాన్స్‌మిషన్ లాసెస్ మొదలైనవి ఏమున్నా వాటిని అరికట్టాలని చెబుతున్నాము. ప్రభుత్వం నుండి పాజిటివ్‌గా సమాధానం వస్తుందని అనుకుంటే సమాధానం రానివ్వకుండా అడ్డుకోవడం సరయినది కాదు. ప్రభుత్వం నుండి పాజిటివ్‌గా స్పందన లభిస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

( అంతరాయం)

ఉ.10.50

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ రోజు, నిన్న, రెండు రోజులు జరిగిన అన్ని విషయాలు, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు టి.వి.ల ద్వారా ప్రజలంతా చూస్తూనే ఉన్నారు. 80 రోజుల నుండి ప్రజలంతా అనుభవిస్తున్నారు. సభానాయకులవారు మాట్లాడేటప్పుడు పాపం ప్రతిపక్షాలు గొడవ చేయడం, సభా సాంప్రదాయానికి విరుద్ధం . ఇది బాధాకరము. కాని ప్రతిపక్షంలో ఉన్న సభా నాయకులు మాట్లాడుతూఉంటే, సభకు బాధ్యత వహించవలసిన మంత్రులు, అధికార పార్టీ సభ్యులు మాట్లాడడం న్యాయమా? మా మిత్రులు, ఈనాడు జాతీయ, రాజకీయ పార్టీల్లో ఉన్న ఇటు పక్క వారు గొడవ చేస్తున్నారని అన్నారు. కాని అటుపక్కన ఉన్నవారు కుడా గొడవ చేస్తున్నారు, అది గమనించవలసిన అవసరం ఉంది. గొడవ జరగకుండాఈ ఛెయిర్ గౌరవాన్ని కాపాడవలసిన భాధ్యత ప్రతీ సభ్యుడిమీద ఉంది. కాని మనకు తో చింది మాట్లాడతాం, ఎదుటివారు మాట్లాడేది అగుపడనివ్వమనేది భావ్యం కాదు. సి.పి.ఐ.యం. పార్టీ పక్షాన మాట్లాడుతున్నాము. ఇతర జాతీయ పార్టీలు మాట్లాడారు. ఇక్కడ మనం ఏమి చేస్తున్నాం, బయట ఏమి జరుగుతోందనేది ప్రతీవారు చూడాలి. ఆ బాధ్యత ఉంది. ఇప్పుడు మాట్లాడే వరుసలో అమ్మాఅని సంభోదించడం సాంప్రదాయంగా వస్తున్నది. మనం ఆ పదాన్ని భారత సంస్కృతి నుండి తీసుకొన్నదని ఎక్కువ మంది సోదరులు ఈ సంస్కృతి గురించి చెబుతున్నారు. చివరగా ఒక మాట మనవిచేస్తున్నాను. ఈనాడు ఎంతోమంది ఎన్నో విషయాలు చెప్పినా అవన్నీ ప్రజలు బయట చూస్తున్నారు. ప్రజలు బయట 80 రోజుల నుండి చూస్తున్నారు. నేనుకాదనడం లేదు. ఇప్పుడున్న పరిస్థితిలో మనం అర్ధంచేసుకోవాలి. ముఖ్యమంత్రిగారు ప్రజలకు జవాబు దారీగా ఉండాలి. 80 రోజుల

నుండి బయట గొడవ చేస్తున్నారు, చూస్తున్నారు దొడ్డిదారిన మనం తప్పించుకొన్నది ప్రజలు, పత్రికలు అంతా చూస్తున్నారు. గౌరవనీయులు రాజశేఖరరెడ్డిగారు తప్పు మాట్లాడినా, కొండా సురేఖగారి గురించి ముఖ్యమంత్రి తప్పుగా మాట్లాడినా అంతా ఒక్కసారి పేపర్లో చూడండి. మనం అరవడంవల్ల మన అరుపులుమాత్రమే మిగులుతాయి. ప్రజలంతా ఆందోళనతో చూస్తున్నారు. మనం సభాసాంప్రదాయం గురించి మనమే ఎథిక్స్ కమిటి పెట్టుకున్నాము. కాని ఎథిక్స్ కమిటిని వేసినవారే సభలో వెనక ఉండి మాట్లాడితే , మంత్రులు ఏమీ మాట్లాడని దయనీయమయిన పరిస్థితి ఉంది. బయట కంట్రోల్‌గా ఉండాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మనం ఎథిక్స్ కమిటి మీద ప్రతిజ్ఞ చేసాము. ఈ సభలో వచ్చిన తరువాత ఓత్ తీసుకున్నాము. ఆ ఎథిక్ కమిటి రూల్స్‌ని పాటించవలసిన మనమే పాటించకపోతే అది ఏ విధంగా సభా మర్యాద అవుతుందో ఒక్కసారి చూడాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇప్పుడు పెద్దలు ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. ఎథిక్స్ కమిటీలో నిర్వచించిన ఎథిక్స్ మీద ప్రమాణాలు చేసాము. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసాము. అనేక బాసలు చేసి ప్రజల బాగోగులు చూస్తామని చెప్పాము. ప్రజలంతా ఆందోళనతో ఉన్నారు. ప్రజల తలలు పగులుతున్నాయి. మన బాధ్యత ఎంతో ఉంది. ఈ విషయం గమనించకుండా మనం ఎథిక్స్ కమిటిని వ్యతిరేకించవద్దు. మనం ప్రజల బాగోగుల గురించి చూడాలి.

శ్రీ డి. శ్రీనివాస్: అనుకోకుండా సభలో ఒక విషయం గురించి చర్చ వచ్చింది. ' అమ్మా'అని సంభోదించడం మీద నాకు అర్ధమయినంతవరకు చెబుతాను. ఇంగ్లీష్‌లోని 'మేడమ్ 'అనే పదానికి తెలుగులో ఏమని అంటారో ఒక్కసారి చూస్తేబాగుంటుంది. ఈ మాట ఎందుకు అంటున్నానంటే ఇంకో 4 సంవత్సరాలు మీరు అక్కడే అధ్యక్షస్థానంలో కూర్చోవాలి. అలా అని కాదు మీరు డెప్యూటీ సి.యం . కావాలని కోరుకుంటున్నాను. ఈ 4 సంవత్సరాలు అధ్యక్షస్థానంలో కంటిన్యూ అయితే ఈ సమస్య పదే పదే రావచ్చు, అది మర్యాదగా ఉండదు. నేను ఒక్కటే చెప్పదలచాను ఏమిటంటే 'అమ్మ'అనే పదం absolutely , మేడమ్‌ని తెలుగులో సంభోదించడంతప్ప ఇంకొకటి కాదు. అది అగౌరవంగా లేదు. ఇక రెండవ విషయం, గౌరవనీయులు బి.జె.పి నాయకులు మాట్లాడారు. మేము అటువైపు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీవారు ఇటువైపు, మధ్యలో కమ్యూనిష్టులు చాల సంఖ్యలో ఉండే నారు. వారు అప్పుడు తెలుగుదేశంపార్టీకి మిత్రపక్షాలు. ఎప్పుడయినా సమస్య హౌస్‌లో వస్తే, ఇక్కడుండే పువ్వాడ నాగేశ్వరరావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, ఓంకార్, విఠల్‌రెడ్డిగార్లు వారిని సమన్వయపరచి , రెండువైపులా ఒప్పించి సభా సాంప్రదాయాలు చెప్పి జాగ్రత్తగా నడచుకోమని సలహాలు ఇచ్చేవారు. ఒక్కోసారి తెలుగుదేశంవారిని అప్పుడప్పుడు మందలించేవారు. మాకు సలహాలు ఇచ్చేవారు. కానీ అధ్యక్షా, ఇక్కడ ఇంద్రసేనారెడ్డిగారు కూర్చున్నారు. 10 సార్లు నేను ప్రక్కన కూర్చొని చెప్పాను. ఏమయ్యా ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీవారినే అంటున్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు అనేకసార్లు కాగితాలు చూపుతూ అరుస్తూ ఉన్నారు. దానిగురించి ఒక్క మాట కూడా మాట్లాడరు. దయచేసి మధ్యలో ఉన్న అపోజిషన్ పార్టీవారిని సాధ్యమయినంతవరకూ సమన్వయంకోసం ప్రయత్నం చేయమనండి. ఈ సభని హుందాగా నడపడంకోసం వారి ప్రయత్నం వారిని చేయమనండి. మీరు చెప్పండి. అపోజిషన్ పార్టీకి, మెయిన్ అపోజిషన్ పార్టికి, రూలింగ్‌పార్టీలో వారికి ఎవరి బాధ్యత వారికి ఉందని ఇదివరకు సభలో అశోకగజపతిరాజుగారు ఎన్నో సార్లు అనడం నేను విన్నాను.

" The Opposition will have its say while the Government will have its say. " That should be the attitude. Let us run the business in those lines and I request other parties to be impartial. జాగ్రత్తగా వ్యవహరించాలి కానీ మరీ ఏకపక్షంగా అలయన్స్ ఉందని ఇలా కాదు. మొదటి రోజే వాగ్దానం చేశారు. మేము 5 సంవత్సరాలు వెల్‌లో పోడియం వద్దకు పోము అని అన్నారు. ఎందుకు కమిట్‌మెంట్ చేశారో మాకు తెలియదు. ఎథిక్స్ కమిటిని అందరూ గౌరవించాలి. కాదని అనడం లేదు. అందరూ గౌరవించాలి. మేమూ వాగ్దానం చేసాము,కా దనడం లేదు. కేవలం టోటల్‌గా తెలుగుదేశానికే

అమ్ముడుపోయారేమోవీరని, అందుకనే ఆ రకంగా వ్యవహరించారేమో తెలియదుకానీ దయచేసి ఆ సంభోదించే వ్యవహారానికి let us put a full stop. అందరికి మీ పట్ల గౌరవం ఉంది. అందరూ మిమ్ములను గౌరవంగా పిలుస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః శ్రీనివాస్‌గారు మాట్లాడినట్లు మేము అటు వైపు, ఇటువైపు మీడియేట్ చేయడం లేదు, మధ్యవర్తిత్త్వం వహించడం లేదనే విషయం అన్నారు. మేము ఎవరికో మధ్యవర్తిత్వం వహించడమో,ఎవరికో అమ్ముడుపోవడంఅని వారు మాట్లాడిన భాష objectionable. అది సరయినది కాదు. పెద్దలు, వారికి గౌరవం ఉంటే దానిని విత్‌డ్రా చేసుకోవాలి. ఆ అమ్ముడుపోయే గుణం, హోల్‌సేల్‌గా ఈ దేశాన్ని అమ్మే గుణం కాంగ్రెస్‌వారికే ఉంది. ఏది తీసుకున్నా కుడా అంటే ప్రతీదానిలో డబ్బులు తిన్నారు. గడ్డిలో, యూరియాలో, రైళ్లలో తిన్నారు. అన్ని కుంభకోణాలు. ప్రతీదానిలోనూ తిని అమ్ముడుపోయే గుణం వారికి ఉంది. వారు ఆ విధంగా మాట్లాడడం సరయినది కాదు. శ్రీనివాస్‌గారు ఆ మాటలను విత్‌డ్రా చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈయొక్క కాంగ్రెస్ సంస్కృతి బి.జే.పికి లేదని మనవిచేస్తున్నాను.

( అంతరాయం )

హౌస్‌లో ఏ రకంగా బిహేవ్ చేయాలనేది ఈ శ్రీనివాస్‌గారి దగ్గర నేర్చుకోవలసిన అవసరం లేదు. మరోసారి మనవిచేస్తున్నాను. ఈ హౌస్ హుందాగా నడవాలి. ఇండివిడ్యుల్‌గా ఒకరినొకరు అనుకోవడం సరయినదికాదు. శ్రీనివాస్‌గారు ఆ పదాలను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డిః ఇది చాలా దురదృష్టకరమయిన విషయం . పాపం శ్రీనివాస్‌గారు అన్నది తమరి సమక్షంలో జరిగిన విషయమే. ఆయన ఏమి తప్పు మాట్లాడారు. ఏ కొంచెం అనుకోవడానికి వీలు లేదు. ఎప్పుడయినా ఆవేశాలు పెరిగినప్పుడు ఇంతకు ముందు సుహృత్‌భావ వాతావరణంలో ఇద్దరికి నచ్చచెప్పే కార్యక్రమం కమ్యూనిష్టువారు చేసేవారని వారి పేర్లన్నీ ఈయన చెప్పారు. డెరొగేటరీగా వారిని ప్రెయిజ్ చేసారు. అటువంటి ప్రెయిజ్‌కి తాము అనర్హులమని ఇంద్రసేనారెడ్డిగారు అనుకుంటే నాకు అభ్యంతం లేదు. మేము అటువంటి కార్యక్రమాలు చేయము, మాకు ఇవి వద్దుఅని, మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని అంటే మాకు అభ్యంతరం లేదు. కానీ కాంగ్రెస్‌పార్టీవారు అమ్ముడుపోయారు, శ్రీనివాస్ అమ్ముడు పోయేవాడు, కాంగ్రెస్ పార్టీ అమ్ముడు పోయేదని,కాంగ్రెస్ పార్టీ దేశాన్నంతా తినేసిందని రకరకాలుగా అన్న మాటలు దయచేసి రికార్డునుండి తొలగించండి ఇది బాగా లేదు, ఏ మాత్రం బాగా లేదు.

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు ఈ హౌస్‌లో ఇంద్రసేనారెడ్డేకాదు, ఎవరు ఉన్నాసరే, ఇద్దరి మధ్యలో సమస్యలున్నప్పుడు ఈ సభ హుందాగా నడవడానికి లీడర్‌గా అయినా, ఇండివిడ్యుల్‌గా అయినా సరే అందరూ సహకరించాలి. మధ్య మధ్యలో అవసరం ఉన్నప్పుడు మాట్లాడాలి. కాని ఇంతకుముందు జరిగిన రెండు సంధర్భాలలో ఆ రకమయిన అవకాశాలు వచ్చినప్పుడు మాట్లాడాము. మొన్న వారిని సస్పెండ్ చేసినప్పుడు బడ్జట్ ప్రవేశపెట్టేటప్పుడు మెయిన అపోజిషన్ పార్టీ లేకుండా పెట్టుకోవడం మంచిది కాదు. వారిని పిలిపించండిఅని రిక్వెస్ట్ చేసాను. కాని వారితో పర్సనల్‌గా మాట్లాడినప్పుడు ఏమయ్యా, ఈ సజెషన్ చేయాలా మీరేమంటారు అంటే, మేము బయట డిసైడ్ చేసుకున్నాము. అది ప్రారంభిస్తే మా కార్యక్రమం ఉంది. వంతులవారీగా లోపల కూర్చుంటాము. ఒక బ్యాచ్‌ని అవతల ఎత్తేస్తారు. ఇంకో బ్యాచ్ రెడీగా ఉంటుంది. ఇక ఇలా మాట్లాడితే మేము చెప్పేది ఏముంది. అటువంటి అవసరం ఏముంది.

**ఉ.11.00**

రెండు టీమ్‌ల మధ్యలో మేము మధ్యవర్తిత్వం చేసే అవసరమున్నప్పుడు మధ్యవర్తిత్వం తీసుకురావాలంటే, వారు ఫర్మ్‌గా ప్రిజుడీస్‌తోటి ముందే ప్రీ ఆక్యుపేషన్ ఆఫ్ మైండుతో, ఉద్దేశ్యముతో, దుర్బుద్ధితో, దుష్టబుద్ధితో, వచ్చిన వీరు నాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. నేను హౌజ్‌లో ఎట్లా బిహేవ్ చేయాలో, ఏఏ సజషన్స్ ఇవ్వాలోనన్న అంశాలు నాకు తెలుసు. మా పార్టీ వారు రాబోయే నాలుగు సంవత్సరాలు వెల్ లోకి వెళ్లరని నేను మొదటి రోజునే చెప్పాను. ఈ రోజూ అదే చెపుతున్నాను. హౌజ్‌లొ హుందాగా నడచుకోవాలి. సమస్యలను పరిష్కరించుకోవాలి. బయట ఉన్న ప్రజానీకం మనని చూస్తోందని తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ :- ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అవకాశాన్ని తీసుకొని మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మీరు మేమేదైనా మాట్లాడాలని అడిగితే కోపంగా చూస్తారు. మేమేమి చేయాలో అర్థం కావడం లేదు.

మేడమ్ స్పీకర్ :- రాజశేఖరరెడ్డిగారూ, కోపంగా ఎవర్నీ చూడడం లేదు. ఎవరికి నచ్చినట్లు వారు అవకాశాన్ని తీసుకొంటున్నారు. మాట్లాడుతున్నారు.

డా. వై .ఎస్. రాజశేఖరరెడ్డి :- ఆయన ( ఇంద్రసేనారెడ్డి ) అమ్ముడుపోయారనే రకంగా రకరకాలుగా మాట్లాడుతున్నారు. దయచేసి వాటిని 'ఎక్స్‌పంజ్ ' చేయండని అడిగాము. మేమేదో బయటే నర్ణయాలు తీసుకొని వచ్చి, బ్యాచ్‌లు బ్యాచ్‌లుగా సభలో హాజరౌతున్నామని ఆయనకు ఎవరైనా చెప్పుంటే వారి పేర్లనైనా చెప్పమనండి. అనవసరమైన ఆవేశాలు రెచ్చిపోతున్నాయి. చిన్న పనిచేసి, అమ్ముడుపోయారనే కంటెక్స్ట్‌లో మాట్లాడిన మాటలన్నిటినీ ఎక్స్‌పంజ్ చేయండి. 'దేశాన్ని అమ్మేశారనే' మాటల్ని ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- వారామాట అనకపోతే ఐ విల్ విత్‌డ్రా దట్ వర్డ్.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అమ్ముడు పోయారు, దేశాన్ని అమ్మివేశారనే మాటలను దయచేసి ఎక్స్‌పంజ్ చేయండి. సభ హుందాతనంగా జరిగితే బాగుంటుంది.

(అంతరాయం)

మీరు ఆ వర్డ్స్‌ని 'ఎక్స్‌పంజ్ ' చేస్తున్నారా ? లేదా ?

మేడమ్ స్పీకర్ :- మీరు కూర్చోండి. బాబూమోహన్ గారు మీరు మాట్లాడండి. నేను చెపుతున్నాను మీరు కూర్చోండి. నేను ఆ విషయం పరిశీలిస్తాను, మీరు ఓపిక పట్టండి.

(అంతరాయం)

(కొంతమంది కాంగ్రేస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. )

మేడమ్ స్పీకర్ :- సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చోండి

(అంతరాయం)

శ్రీనివాస్ గారు మాట్లాడారు. మీరంతా వెళ్లి కూర్చోండి.

(కాంగ్రేస్ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లోకి వెళ్లి నిలుచున్నారు.)

నేను రికార్డులను పరిశీలించి డేరోగేటరీ వర్డ్స్ ఏమైనా ఉంటే వాటిని 'ఎక్స్‌పంజ్' చేయడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- వారు కాంగ్రేస్ పార్టీని గురించి అన్నారు.

మేడమ్ స్పీకర్ :- మీరందరూ మీ మీ స్థానాల్లో ఎందుకు కూర్చోరు. శ్రీ శ్రీనివాస్ గారు అనకపోతే నేను ఆ వర్డ్స్‌ని విత్‌డ్రా చేసుకొంటానని శ్రీ ఇంద్రసేనారెడ్డి గారు అన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మేడమ్ స్పీకర్, శ్రీనివాస్ గారు మా గురించి మాట్లాడుతూ మేమెలా బిహేవ్ చేయాలని చెపుతూ మేము వారికి 'అమ్ముడు పోయామనే' పదం వాడారు. ఇప్పుడు వారనలేదంటే సరిపోతుందా ? మైకు బంద్ చేసుకొని నేనూ అనలేదని బయటకు వెళ్లి చెపుతాను.

(అంతరాయం)

నేను చెప్పేది పూర్తిగా వినండి. మీరు రికార్డులను చూడండి. వారనలేదని అంటున్నారు. మీరు శ్రీనివాస్ గారు మాట్లాడిన మాటల రికార్డులను చూసిన తరువాత అందులో ఉన్నట్లయితే క్షమాపణ వారిని చెప్పమనండి. లేకపోతే, నేను తప్పుడుగా విని మాట్లాడినందుకు క్షమాపణ చెపుతాను. అయితే ఇది ఆఫ్ ది రికార్డ్‌గా పోకూడదు. మీరు మాత్రమే చూసుకొని అక్కడికక్కడే వ్రాసుకోవడం కాదు. మళ్లీ చర్చ అసెంబ్లీ లోకి రావాలి. వారు (శ్రీనివాస్) ముందుగా నేను తప్పు మాట్లాడానని సభలో మాట్లాడాలి. అప్పుడే నేను అన్న మాటలను విత్‌డ్రా చేసుకొంటాను కానీ అంతవరకు విత్‌డ్రా చేసుకోను. అంతవరకు మీరు ఎక్స్‌పంజ్ చేయడానికీ వీలు లేదని గౌరవంగా మనవి చేస్తున్నాను.
ఉ. 11.10

శ్రీ డి. శ్రీనివాస్ః–అధ్యక్షా, ఇంద్రసేనా రెడ్డిగారు అన్న మాటలకు ఒక విషయం చెపుతున్నాను. మీరు రికార్డులు పరిశీలించండి. కేవలం అదేకాదు. ఈరోజు ఉదయం, నిన్నటి నుండి జరిగిన రికార్డులను అన్నిటినీ పరిశీలించండి. చాలా డిమాండ్స్ వున్నాయి . చాలా విషయాలు సభ సాంప్రదాయాలకు విరుద్ధంగా వుండే చాలా మాటలను చాలా మంది మాట్లాడారు. మొత్తం రికార్డులను వేరిఫైచేయండి. మేము చాలా స్పెసిఫిక్‌గా ఇస్యూను క్లోజ్ చేద్దామనే మాటను అన్నాము. అన్న తరువాత కూడా if he still insists - రికార్డులు చూడండి. వారు అప్పాలజీచెప్పాలి. వారు చెప్పిన తరువాత నేను అప్పాలజీ చెపుతాను. టోటల్‌గా అన్ని రికార్డులను చూడమని మేము ఎప్పటినుండో డిమాండు చేస్తున్నాము. నిన్నటి నుంచి వున్న అన్ని ప్రొసీడింగ్స్‌ను వెరిఫై చేయండి. హౌస్‌ను అడ్జర్న్ చేసి రికార్డులు చూడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః– అసలు పిల్లి బయటపడింది. అందువల్ల మూడు రోజులకు లింక్ పెడుతున్నారు.

(అంతరాయం )

SRI D. SRINIVAS: Once again I am reiterating. I have not said it. – ఇంద్రసేనా రెడ్డిగారికి ఒక చిన్న విషయం చెప్పాలి. నేను వారికి గౌరవం యిచ్చి , హుందాతనం యిచ్చి, ఒక గొప్ప స్థాయిని యిచ్చి, అసెంబ్లీలో మంచి వ్యవహారం చేయడానికి మీరు దోహదపడాలని అంటే, వెంటనే వారు మమ్ములను ప్రొవోక్ చేయడం మొదలు పెట్టారు. బయట ఇలా అన్నారు. రెండు బ్యాచ్‌లు వస్తాము అన్నారు అనడం సబబుకాదు. మేము ఎంతో గౌరవం ఆయనకు యిస్తే ఆయన ప్రొవోక్ చేయడం బాగోలేదు. I am very very clear. Now that he has thrown a challenge. I am prepared to accept that challenge, but subject to the condition …….. మీరు అన్ని రికార్డులను పరిశీలించాలి.

(అంతరాయం )

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు పోడియం వద్దకి వెళ్లారు. )

మేడమ్ స్పీకర్ః– శ్రీనివాస్‌గారు ఛాలెంజ్‌చేశారు. ఇంద్రసేనా రెడ్డిగారు ఇంకో మాట అంటున్నారు. ఆయన ఒక మాట అంటే, ఈయన ఇంకో మాట అంటున్నారు. ప్లీజ్ ఏమిటండీ ఇది? నేను రికార్డులను పరిశీలించి అందులో డెరొగేటరీగా వున్నట్లయితే ఎక్స్‌పంజ్ చేస్తాను.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడుః– మేడమ్ స్పీకర్, ఇప్పటికే చాలా సమయం అయింది. 11.30 గంటలు కావస్తున్నది. గౌరవ సభ్యులకు తమరు, రికార్డులను పరిశీలిస్తామని చెప్పారు. రికార్డులను పరిశీలించిన తరువాత అందులో అన్‌పార్లమెంటరీగా ఏమైనా వున్నట్లయితే ఎక్స్‌పంజ్ చేస్తామన్నారు. ఒకటి గుర్తుంచుకోవాలి. ఎక్స్‌పంజ్ చేస్తామన్న మాటలు had already gone to the public. సో అఫిషియల్ రికార్డులలో తొలగించడానికి మీరు పరిశీలిస్తామన్నారు. మీరు పరిశీలించిన తరువాత ఒక వేళ అన్ పార్లమెంటరీ వర్డ్స్ వుంటే ఎక్స్‌పంజ్ చేయవచ్చు. అంతవరకూ గౌరవ సభ్యులను ప్రొసీడింగ్స్‌లో పాల్గొనవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం )

ఉ.11.20

మేడమ్ స్పీకర్: మీరు వెళ్లి కూర్చొండి నేను రికార్డ్సు పరిశీలిస్తాను అంటున్నాను. రామకృష్ణారెడ్డిగారు మీరు వెళ్లి కూర్చొండి.

(అంతరాయం)

నేను ఏమి చేయను, నన్ను మాట్లాడనీయండి, మీరు మాట్లాడనివ్వరా?

(అంతరాయం)

మీరు దయచేసి కూర్చోండి .

(కాంగ్రేస్ సభ్యులనుంచి '' వెంటనే రికార్డ్సు పరిశీలించాలి '' ,
''వి వాంట్ జస్టిస్ '' అని నినాదాలు )

అసలు స్పీకర్‌గా నేను ఏమి చెప్పాలని అనుకొంటున్నానో చెప్పనీయండి, నన్ను చెప్పనీయకపోతే ఎట్లా? మీరు వెళ్లి మీ మీ స్థానాల్లో కూర్చోండి, నేను చెప్పేది మీరు వినండి.

(అంతరాయం)

మీ స్థానాల్లో ఉంటే కదా నేను ఏదన్నా చెప్పాలి. నేను చెప్పేది మీరు వినాలా? మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. నేను చెప్పేది వినకుండా మీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే ఎట్లా?

(అంతరాయం)
(''వుయి వాంట్ జస్టిస్'' అని కాంగ్రెస్ సభ్యులనుంచి నినాదాలు)

హౌస్ ఆర్డర్లో ఉండాలి మీరు వెళ్లి దయచేసి కూర్చొండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇప్పటికి మూడు గంటలు అయినది. నేను కాంగ్రేస్ పార్టీ సభ్యులకు అదే మాదిరిగా ప్రతిపక్ష నాయకుడికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు కొంతమంది రికార్డు చూడమని చెబుతున్నారు.గౌరవ సభ్యులు కూర్చొంటే స్పీకర్ ఏమన్నా చెప్పేదానికి అవకాశం ఉంటుంది . దయచేసి కూర్చొండి.

మేడమ్ స్పీకర్: నేను ముందు నుంచి చెబుతున్నాను సభ ఆర్డర్లో ఉండాలని .

శ్రీఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ రోజు సభా మర్యాదలు కాపాడాలి.వారు ఇష్టం వచ్చిన ప్రకారంచేస్తుంటే మంచిది కాదు. మర్యాద వుంది . సభకు గౌరవం వుంది. శాసనసభలో హుందాగా ప్రవర్తించాలి. దయచేసి కూర్చోండి .స్పీకర్ ఏమన్నా చెప్పడానికి అవకాశం ఉంటుంది.

మేడమ్ స్పీకర్: సభ ఆర్డర్లో ఉండాలి మీమీ స్థానాల్లో కూర్చోండి .

(కాంగ్రెస్ సభ్యులు పోడియంను వదలి తమ, తమ స్థానాలో కూర్చొన్నారు )

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, దీని మీద ఒక నిర్ణయం తీసుకొని దాని ప్రకారం యాక్టు చేస్తే బాగుంటుంది .

MADAM SPEAKER: The House is adjourned for 10 minutes.

[ The House then adjourned ]

***

**(సభ తిరిగి మ. 12 గం . 23 నిమిషములకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నేను మాట్లాడే సందర్భంలో ఈ సభ హుందాతనంగా నడవాలనే భావనతో కొన్ని సూచనలు చేయటం జరిగింది. ఆ సూచనలు చేసే సమయంలో మరొక మాట, స్లిప్ ఆఫ్ టంగ్‌వల్ల వచ్చింది. దానిని నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. రికార్డ్స్‌లో కూడా ఆ మాట తొలగించవలసినదిగా చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈరోజు ఎలక్ట్రానిక్ మీడియా మొదలైనవి ఉపయోగంలో ఉన్నాయి కాబట్టి ఇటువంటి విషయాల్లో నా అటువంటివాడు బ్రతికిబయటపడగలిగాడు. చాలామంది సభ్యులు, అందులో మా సభ్యులు కూడా ఉన్నారు, ఈ మాట అనలేదు, అనలేదు అని అంటుంటే కాదు, నేను విన్నానని చెప్పటం జరిగింది. మీరు అంగీకరించి రికార్డ్స్ పరిశీలించటం జరిగింది. వారు ( శ్రీ డి. శ్రీనివాస్) అనుకోకుండా ఈరకంగా జరిగిందని, ఆ మాటలు విత్‌డ్రా చేసుకుంటున్నానని చెప్పారు. నా విషయానికొస్తే నేను అప్పుడే చెప్పాను, ఆ రకంగా నేను కూడా అన్నట్లయితే నేను కూడా అన్ని వార్డ్స్ విత్‌డ్రా చేసుకుంటున్నానని అన్నాను. వారు విత్‌డ్రా చేసుకున్నారు కాబట్టి నేను కూడా విత్‌డ్రా చేసుకుంటున్నాను. అసలు వారు ఆవిధంగా అన్నారు కాబట్టే నేను ఆ పదాలు వాడాను. ఈ సందర్భంగా ఒక విషయం తమ దృష్టికి తీసుకురాదలచాను. ఇండివిడ్యువల్‌గా సాంప్రదాయాలకు విరుద్ధంగా మేము ఏవైనా మాటలు మాట్లాడుకుంటే తమరు వాటిని విత్‌డ్రా చేయిస్తున్నారు. అయితే ఛైర్‌పై ఈ సభలో చాలా విషయాలు మాట్లాడారు. వాటి విషయంలో మీరు ఒక నిర్ణయానికి రావాలి. ఛైర్‌కు హుందాతనం కల్పించేట్లు చేయాలని నేను కోరుతున్నాను.

MADAM SPEAKER: I request Sri P. Srinivas Reddy, Minister for Mines and Geology, to move the Andhra Pradesh Mandal Parishads and Zilla Parishads (Transitional Arrangements) Bill, 2000, on behalf of the Chief Minister.

SRI P.SRINIVAS REDDY,(DEPUTISING THE CHIEF MINISTER ) Madam Speaker, with your permission I beg to move

"That leave be granted to withdraw the Andhra Pradesh Mandal Parishads and Zilla Parishads (Transitional Arrangements) Bill, 2000.

MADAM SPEAKER: Motion moved. The question is.........

(Interruptions)

Please resume your seats.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, ఇంద్రసేనారెడ్డిగారు మరియు శ్రీనివాస్‌గారు వాడిన మాటలు అన్‌పార్లమెంటరీగా ఉన్నాయని వారే విత్‌డ్రా చేసుకున్నారు, ఎక్స్‌పంజ్ చేయాలని కోరారు. గౌరవప్రదంగా వారే కోరారు, చాలా సంతోషం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నేనేమి అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడలేదు. వారు ఆ భాష ఉపయోగించటంవల్లనే ఆవిధంగా మాట్లాడాను. అందువలననే ఆ భాషను విత్‌డ్రా చేసుకున్నాము.

శ్రీ వై. రామకృష్ణుడు: ఉభయ కుశలమైన విషయాలపట్ల వారు స్పందించటం చాలా సంతోషకరం. అయితే ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఛైర్‌ను ఉద్దేశించి మాట్లాడిన మాటలు మనం చూస్తే అవి కూడా
విత్‌డ్రా చేసుకోవటంగాని, క్షమాపణ చెప్పటంగాని చేయాలి. అప్పుడే ఈ సభయొక్క సాంప్రదాయాన్ని, గౌరవాన్ని వారు కాపాడినట్లు అవుతుంది.

(అంతరాయం)

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి: మాట్లాడాల్సిన అంశం పూర్తికాకుండా మీరు వేరేదానికి పోవడం ఏమిటి?

శ్రీ వై. రామకృష్ణుడు: మేడమ్ స్పీకర్, మాకు వేరే బిజినెస్‌కు వెళ్లటానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కాకపోతే రాజశేఖర్‌రెడ్డిగారు ముందు క్షమాపణ చెప్పిన తరువాత మీరు ఏ బిజినెస్ తీసుకున్నప్పటికీ దాంట్లో మేము పార్టిసిపేట్ చేస్తాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: ముఖ్యమంత్రిగారు మాట్లాడిన విషయాలు కూడా చెప్పమనండి. ఏ పాయింట్ మీద క్షమాపణ చెప్పాలో కూడా చెప్పండి. మైక్ ఇవ్వండి మేడమ్.

**( అధికారపక్ష సభ్యులనుండి ఈ సందర్భంగా అంతరాయం)**

మేడమ్ స్పీకర్: ప్లీజ్ దయచేసి కూర్చోండి. దయచేసి సభ్యులందరూ కోఆపరేట్‌చేయాలి. సభ్యులంతా కోఆపరేట్ చేస్తే రెగ్యులర్ ఎజెండాలోకి వెళ్లగలము.

శ్రీ టి. సీతారామ్: నాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

SRI D.SRINIVAS: Madam Speaker, I have not yet completed my speech.

అధ్యక్షా, నేను మాట్లాడిన ఏ మాటైతే మీరు విత్‌డ్రా చేసుకోమని కోరారో ఆ మాటను నేను విత్‌డ్రా చేసుకున్నాను. విరామ సమయంలో నేను కూడా ఆ కేసెట్‌ను చూడటం, వినటం జరిగింది. వెంటనే విత్‌డ్రా చేసుకోవటానికి ఒప్పుకోవటం జరిగింది. మీరు హౌస్ ఎడ్‌జర్న్ చేసి రికార్డ్స్ చూద్దామన్నప్పుడు నేనొక కండిషన్ పెట్టాను. రెండు, మూడు రోజులుగా ఇటువంటి యాస్‌పర్షన్స్ జరిగాయి, ఇటువంటి డిమాండ్స్ కూడా ఉన్నాయి. you will be very kind enough if you can get the tape recorded cassets of the last four days also and go through them as to who spoke against whom. అధ్యక్షా, మనం వీటి జోలికిపోదాం అంటే అన్నీ చూడండి. ఎవరెవరు ఏమన్నారో, ఎవరెవరు క్షమాపణ చెప్పాలో, ఎవరెవరు విత్‌డ్రా చేసుకోవాలో అన్నీ చూసి ఆవిధంగా చేయండి, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

(Interruptions)

మ 12.30

అధ్యక్షా, ఇటువంటి వాటికి తెరపడాలంటే, అన్ని విషయాలను వెరిఫై చేసిన తర్వాత క్లియర్ చేసి మళ్లీ భవిష్యత్తులో జరగకుండా ప్రయత్నం చేద్దాం .

(ఈ దశలో అధికారపార్టీ సభ్యులు – రాజశేఖర్‌రెడ్డిగారు క్షమాపణ చెప్పాలి – అంటూ నినాదాలు చేసారు.)

మేడమ్ స్పీకర్ః– ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడుః– అధ్యక్షా, శ్రీనివాస్‌గారు చాలా హుందాగా చెప్పారు, ఇంతకుముందు కూడా మీ దృష్టికి తీసుకొచ్చాను, మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, ఈ సభను ఏవిధంగా హుందాగా నడుపుకోవాలి, సభాహక్కులను ఏవిధంగా కాపాడాలి, ముఖ్యమంత్రిగారు మరియు ప్రతిపక్ష నాయకులు కలిసి పని చేయాలని చాలా స్పష్టంగా చెప్పారు. శ్రీనివాస్‌గారు, ఇంద్రసేనారెడ్డిగారు ఇద్దరూ కూడా చాలా స్పోర్టివ్‌గా తమ మాటలను విత్‌డ్రా చేసుకుంటూ, క్షమాపణలు చెప్పి ఈ హౌస్‌లో కార్డియల్ అట్మాస్ఫియర్ తీసుకొచ్చారు.

ఈరోజు హౌసంతా ఆందోళన చెందుతోంది, ప్రతిపక్షనాయకులు స్పీకర్‌ను గౌరవించవలసిన అవసరం ఉంది, సభ ఆందోళన చెందుతున్నది కుడా ఇందుకే . విమర్శలు చేసుకోవడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల మనల్ని మనం కించపరుచుకునే విధంగా వుంది. ఈ కానిస్ట్యూషన్‌ను, రూల్స్‌ను, మన హక్కులను ప్రొటెక్ట్ చేయవలసింది ఛైర్ . ఎవరు ఆ స్థానంలో వున్నారన్నది కాదు, అధ్యక్ష పదవిని అందరూ గౌరవించవలసిన అవసరం వుంది., ఆవిధంగా చేయకపోతే మనల్ని మనం కించపరుచుకున్నట్లు అవుతుంది. మిమ్ముల్నందరినీ కోరేదేమంటే, సభాహక్కులను, మన హక్కులను కాపాడే స్పీకర్‌గారిని గౌరవించవలసిందిగా కోరుతున్నాను. నేను వాడిన పదజాలం ఏవిధంగా వాడానో, ఏ సీక్వెన్సీలో వాడానో, లేక సర్కాస్టిక్‌గా మాట్లాడానో మీడియా, టి .వి.లు వాచ్ చేస్తున్నాయి. ప్రతిపక్షనాయకులు ప్రిస్టేజ్‌కు పోకుండా, తాను వాడిన పదాల విషయంలో విచారం వ్యక్తం చేస్తే బాగుంటుంది, ఆ సాంప్రదాయం మంచిదని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః– అధ్యక్షా, నేను ఛైర్‌ను అనరాని పదజాలంతో ఏవో మాటలన్నానని ప్రభుత్వ పక్షం వారు అంటున్నారు. అందులో ఒక అనరాని పదజాలం, ఒక బూతు మాట, "అమ్మా" అని మిమ్ములను పిలవడం . అమ్మా అంటే అది ఎంత మంచి మాటో నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అమ్మా అని చిన్నపిల్లలను, సొంతవారిని, అదేవిధంగా కొత్తవారిని అంటాం.

శ్రీ కడియం శ్రీహరిః– "ఏమమ్మా" అని ఎవరిని అంటారు?

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః– అధ్యక్షా, మిమ్ములను ఏమమ్మా అని అంటే తప్పా? మిమ్ములను ఆవిధంగా సంభోదిస్తే తప్పని మీరు అనుకుంటున్నారా? తెలుగుదేశం పార్టీ వారికి అది తప్పుగా కనబడుతోంది. నాకు ఇపుడు 50 సంవత్సరాల వయసుంది. నేను అమ్మా అని పిలిచినా ఇంతవరకు నన్నెవ్వరూ తప్పు పట్టలేదు, కాని వాళ్లు ఎందుకు ఆవిధంగా ఆలోచిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.

లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు మాట్లాడుతూ నేను ఓ .కె . అని అన్నానని చెప్పారు. ఓ.కె. అంటే ఆల్ కరెక్ట్ అని ఇంగ్లీషులో అబ్రువేషన్ ఉంది. సింపుల్‌గా ఓ.కె. అంటారు, ఓ.కె .అనడం ఏవిధంగా అన్‌పార్లమెంటరీ అవుతుందో నాకు అర్థం కావడం లేదు. మరొక విషయం ఏమంటే, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని మిమ్ములను నేను అన్నానని వాళ్లు అంటున్నారు. రికార్డులు తెప్పించి వేరిఫై చేయండి, నేను ఆవిధంగా అనలేదు. మాకు తెలియకుండానే మాకు యిచ్చిన మైకులు ఆఫ్ అవుతున్నాయి. ఇక్కడ చాలా పక్షపాత ధోరణి జరుగుతోందని అన్నాను, కావాలంటే రికార్డులు వేరిఫై చేయండి. జెమిని టి .వి. ప్రసారాలకు సంబంధించి ఇష్టం వచ్చినట్లు చెశారు, జెమిని టి.వి. మా స్పీచ్‌లను ప్రసారం చేయడానికి ఇక్కడ రెడీగా వుంటే, ప్రసారం చేయకుండా చేసారు. ఆసందర్భంలో పక్షపాత ధోరణి నడుస్తోందని చెప్పిన విషయం వాస్తవం, మరొకసారి ఆవిధంగా జరగకుండా రెక్టిఫై చేయండి, అంతే తప్ప పర్సనల్‌గా మీరు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని మాత్రం అనలేదు.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఛైర్ గురించి, ఛైర్ పట్ల, సభాసాంప్రదాయాల గురించి మనమందరమూ చక్కగా వ్యవహరించాలని చాలా గొప్పగా చెప్పారు. ఇదే ముఖ్యమంత్రిగారు ఆనాడు ఇదే సభలో మెంబర్‌గా వున్నపుడు పాపం డిప్యూటీ స్పీకర్‌గావున్న ధర్మారావుగారిని ఇదే కుర్చీలో కుదేసినపుడు, కొట్టినంత పనిచేసిన విషయం తెలుగుదేశం పార్టీవాళ్లకు గుర్తు లేదా? ఈ హౌస్‌కు సంబంధించి, ఛైర్‌ను ఉద్దేశించి ఎవ్వరూ కుడా డెరోగేటరీగా మాట్లాడకూడదు. గడచిన రెండు, మూడు రోజుల్లో ఎవరెవరు డెరోగేటరీగా మాట్లాడారో రికార్డులను వెరిఫై చేయండి, తెలుస్తుంది.

"Shut Up and sit down .. C.M.to Members", this is the banner headline appeared in an English newspaper. ఆవిధంగా అనడం పార్లమెంటరీ లాంగ్వేజ్ అనుకుంటే నేను చేసేదేమి లేదు. గత రెండు, మూడు రోజులుగా ఎవరెవరు ఏవిధంగా మాట్లాడారో రికార్డులు తెప్పించి వెరిఫై చేస్తే మీకే తెలుస్తుంది. ప్రజలందరూ చూస్తున్నారు, వింటున్నారు, ఈహౌస్‌లో అనవసరంగా ఆవేశాలను రెచ్చగొడుతున్నారు, ఊరికే సబ్జెక్టు నుంచి ప్రక్కకు పోతున్నారు, కారణం లేకుండానే సభను డీవియేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమస్యను తీసుకొచ్చింది మీరు, ఈ సమస్యను రాష్ట్రానికి

తీసుకొచ్చింది మీరు, ప్రజల నడ్డి విరిగే విధంగా విద్యుత్ ఛార్జీలు పెంచింది మీరు, అనవసరమైన విషయాలను పక్కకు పెట్టి దయచేసి ముఖ్యమంత్రిగారిని సమాధానం యివ్వమని చెప్పండి. జవాబు చెప్పేముందు వాస్తవాలను చెప్పమనండి, ఆ వాస్తవాలను వక్రీకరించి చెప్పకండి, మళ్లీ హౌస్‌లో ఆవేశాలు పెరుగుతాయి, ఆ వక్రీకరణ వద్దు, ఎటువంటి వక్రీకరణలు లేకుండా, అవాస్తవాలు లేకుండా సమాధానం చెప్పేముందు, ఒకేఒక మాట చెప్పమనండి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తారా? లేదా? చెప్పమనండి, పెంచిన ధరలను ఉపసంహరించమని చెప్పండి . ఇతర రాష్ట్రాలకు, వేరే రాష్ట్రాలకు పోవడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు, ఇక్కడ పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉ పసంహరించిన తర్వాత వేరే రాష్ట్రాలకు వెళ్లి పరిశీలన చేద్దాం, ముందైతే పెంచిన ధరలను ఉపసంహరించండి.

12.40

.ఉపసంహరిస్తున్నాము అనే ఒక్క మాట చెప్పమనండి . నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు . హర్యానా రాష్ట్రంలో మన రాష్ట్రంలో కంటే ఎక్కువ రేటు వుందని అంటున్నారు. హర్యానాలో బొగ్గు దొరకదు . యాష్ దొరకదు . కానీ రైతులకు ఉచితంగా కరెంట్ యిచ్చారు. దాని గురించి యిక్కడ కంపేరిజన్ ఎందుకు? కంపేర్ చేయవలసింది వేరే వుంది . ఎక్కడెక్కడ ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారో కంపేర్ చేయమనండి .

( ఇంటరప్షన్స్ )

శ్రీ వై . రామకృష్ణుడు ;రాజశేఖర రెడ్డి మీ మీద పాస్ చేసిన కామెంట్స్ విత్‌డ్రా చేసుకునే వరకు వారు మాట్లాడింది రికార్డులలోకి పోకూడదని కోరుతున్నాను

డా. వై. యస్ . రాజశేఖరరెడ్డి: మిగిలిన రాష్ట్రాల్లో ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో , మన రాష్ట్రంలో ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో కంపేర్ చేయమనండి మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు . కానీ ముఖ్యమంత్రిగారు తాను చెప్పిందే నమ్మమనడం ఏమీ బాగా లేదు . దయచేసి ఆలోచన చేయండి . ఇది మొత్తం రాష్ట్రానికి సంబంధించిన సమస్య . ఎనిమిది కోట్ల మంది ఆంధ్రులు మన వైపు చూస్తున్నారు. ఒకటి, రెండు, మూడు, నాలుగు రోజులుగా గట్టిగా అడిగినా ప్రభుత్వం మొండిగా వుండడాన్ని ప్రజలు చూస్తున్నారు. ప్రభుత్వ మొండి ధోరణిని తగ్గించుకోమనండి . మొండి ధోరణి వద్దు. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోమనండి . అన్ని విధాలుగా కోఆపరేట్ చేయడానికి మేము సిద్ధంగా వున్నామని సవినయంగా మనవి చేస్తున్నాను. మరీ మరీ చెబుతున్నాను ' ప్లీజ్ రోల్ బ్యాక్ ' .

మేడమ్ స్పీకర్: లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ గారూ, మాట్లాడండి.

శ్రీ వై . రామకృష్ణుడు: అమ్మా, మేడమ్ స్పీకర్,

శ్రీ యన్. నర్సింహయ్య: మేడమ్ స్పీకర్, మాకు అవకాశం కావాలి.

శ్రీ వై. రామకృష్ణుడు: మేడమ్ స్పీకర్, ముఖ్యంగా ఛైర్ మీద రాజశేఖరరెడ్డి గారు చేసిన కామెంట్స్‌కు , రాజశేఖరరెడ్డి గారు బేషరతుగా అపాలజీ చెప్పవలసిన అవసరం వుంది . అపాలజీ చెప్పిన తరువాతనే వారిని ఎలౌ చేయాలి. రెండవది, రాజశేఖరరెడ్డి గారు రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారు . ఒకవైపు సమాధానం చెప్పమంటున్నారు, రెండవ వైపు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి లేస్తే సమాధానం చెప్పవద్దని అంటున్నారు ఈ రెండు నాల్కల ధోరణిని రాజశేఖరరెడ్డి గారు మానుకోవాలి . Unless and until he apologises the House for the comments he made against the House, he should not be allowed. That is our appeal.

(Interruptions)

MADAM SPEAKER: No, I don't give opportunity to anybody.

శ్రీ యన్. నర్సింహయ్య:మేడమ్ స్పీకర్, మాకు అవకాశం కావాలి.

( శ్రీ యన్. నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య పోడియం దగ్గరకు వెళ్లారు )

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి .

( ఇంటరప్షన్స్ )

మీకు చర్చ అక్కర లేదు, ఎజండా తీసుకోనక్కరలేదు,ఒకటే ప్రోగ్రామ్ పెట్టుకున్నారు. గొడవ చేయాలనుకుంటే చేయండి . ఈ రకంగా పోడియం దగ్గరకు వచ్చి స్పీకర్‌ను అట్రాక్ట్ చేయాలని మీరనుకుంటే మీరు చేయలేరు .

( శ్రీ యన్. నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య తమకు మాట్లాడడానికి అవకాశం కావాలని కోరుతూ స్పీకర్ పోడియం దగ్గర నిలబడి యింటరప్ట్ చేయసాగారు )

ఐ యాంసారీ .

( ఇంటరప్షన్స్ )

నాకు తెలుసు . మీరు మీ మీ స్థానాల్లో కూర్చోండి. పోడియం దగ్గరకు వచ్చి స్పీకర్‌ను త్రెటెన్ చేస్తారా? ప్లీ జ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ .

శ్రీ ఎన్. నర్సింహయ్య : గత సాంప్రదాయాలను పాటించండి మేడమ్....

మేడమ్ స్పీకర్ : నాకు తెలుసు, మీరు కూర్చోండి .సభా సాంప్రదాయాలను అందరూ పాటించండి మాటిమాటికి పోడియం దగ్గరకు రావడం ఏమిటి? పోడియం దగ్గరకు వచ్చి అభ్యర్థిస్తారా ? నో, నేను ఎలౌ చేయను.

శ్రీ సున్నం రాజయ్య: ప్రతిసారీ మాగొంతు నొక్కడం జరుగుతోంది. దయచేసి మాకు అవకాశం యివ్వండి.

మేడమ్ స్పీకర్: ముందుగా మీరు మీ స్థానాల్లో కూర్చోండి. సభా సమయం వృధా అవుతోంది. ముందు మీ స్థానాల్లో కూర్చోండి .

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య తమ తమ స్థానాల్లో కూర్చున్నారు )

శ్రీ టి. సీతారాం : మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. ప్రధాన ప్రతిపక్షం తాలూకు వ్యవహారం చూస్తూ వుంటే ఎట్లా వుందంటే ' మేము మీ కంట్లో వేలు పెడతాము . మీరు మా నోట్లో వేలు పెట్టండి ' అన్నట్లుగా వుంది. వారు ఏమి చేసినా మేము ఏమీ చేయకూడదు. ఛైర్ పట్ల వారి వ్యవహారం చూస్తూ వుంటే చాలా అవమానకరంగా వుంది అధ్యక్షా. శాసనసభ బయట , లోపల కూడా పూర్తిగా మీ కంట్రోల్‌లో వుంటుంది. ఇక్కడ ఒక సంఘటన జరిగిన తరువాత వారు బయటకు వెళ్లి మాక్ అసెంబ్లీ కండక్ట్ చేశారు. హౌస్‌లో రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ ' అమ్మా ' అంటే తప్పా అని అంటున్నారు. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తున్నాను. ' అమ్మా ' అనే మాటలో తప్పు లేదు, అభ్యంతరం లేదు . ' ఏమమ్మోవ్, స్పీకర్ గారూ ' ఇదేమిటండీ పశువుల కాపరి లాగా. ఇది ఎంతవరకు సమంజసమో చెప్పండి. అందుకే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. సమయం, సందర్భాన్ని బట్టి అన్నాము తప్ప ' అమ్మా 'అని పిలవడం ఏమాత్రం అగౌరవం కాదు. పిలిచే విధానాన్ని బట్టి మేము ఆక్షేపిస్తున్నాము. ఎవరి ఇంటికైనా వెళ్లి వాళ్ల పిల్లవాడితో ' మీ నాన్న గారు వున్నారా ' అంటే ఎలా వుంటుంది, లేక ' నీ అమ్మ మొగుడు వున్నాడా ' అంటే ఎలా వుంటుంది? గమనించవలసిందిగా కోరుతున్నాను. మాట ఒకటే. కానీ అర్థం ఏమిటో గమనించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు మాక్ అసెంబ్లీ కండక్ట్ చేస్తున్నారు.

( ఇంటరప్షన్స్ )

మాక్ అసెంబ్లీ బయట కండక్ట్ చేశారు. Sri N.Raghuveera Reddy criticised the Speaker alleging that she was acting against the wishes of the people అని మిమ్ములను మీ ఛైర్‌ను ఈనాడు అవమానించడం జరిగింది . He also stated that she did not deserve to be the Speaker for having supported such Chief Minister. Smt.Galla Aruna also joined the criticism stating that though she was a woman, she supressed the voices of women Members. Smt.Surekha acting as a Speaker admitted that she was siding the Ruling Party and stated that she was doing so because she came from the party only. She stated that she suspended all the Opposition Members from the House in spite of the fact that it was an act of onslaught on Democracy. ఈవిధమైన అవమానపూరితమైన వ్యాఖ్యానాలు ఈనాడు చేయడం జరిగింది అధ్యక్షా. గౌరవ ప్రతిపక్ష నాయకులు హౌస్‌లో మాట్లాడుతూ నారాయణరావుగారు ఎప్పుడూ నేమ్ చేయలేదని అన్నారు. ఇదే సభ్యులను వారం రోజులు సస్పెండ్ చేస్తే సిహెచ్. రాజేశ్వరరావు గారు ఈ సభను అభ్యర్థించి మరలా శాసనసభకు రప్పించిన విషయం గుర్తు చేస్తున్నాను. అంతేకాదు, కాంగ్రెస్ పార్టీ సంస్కృతిని గురించి తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను . ఇదే శాసనసభలో శాసనసభ్యులను 17 రోజులు యింప్రిజన్‌మెంట్ చేస్తూ రూలింగ్ చేయడం అనేది, ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటు అని మనవి చేస్తున్నాను. ఈనాడు నేను మనవి చేస్తున్నాను అమ్మా. ఈ శాసనసభలో మీ సభాపతి స్థానానికి గౌరవం యివ్వకుండా, మిమ్మల్ని అవమానపరచే వ్యాఖ్య లు చేసినందుకు వారు క్షమాపణ చెప్పిన తరువాతనే ఈ చర్చను కొనసాగించాలి. అప్పటివరకు ఈ చర్చల్లో ఆయన మాట్లాడడానికి వీలు లేదు. ఆయన క్షమాపణ చెప్పిన తరువాత మాత్రమే ప్రొసీడింగ్స్‌ను ముందుకు జరిపించడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

12.50

శ్రీ నోముల నరసింహయ్య : – అధ్యక్షా, గౌరవ అధికార పక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నటువంటి పరిస్థితులను పూర్తిగా ఆంధ్ర ప్రజలు గమనిస్తున్నారు. నేను ఒకే ఒక్కటి తమరి ద్వారా మనవి చేసేది ఏమంటే ఈ రోజు అమ్మా అనే పదం ఎంతో పవిత్రమైనది. సంప్రదాయము, సంస్కృతి గురించి చెప్పేవాళ్లకు నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. మాకంటే ఎవరికీ సంస్కృతి గురించి తెలవదు. నేను ఒకే ఒకటి చెప్పదలచుకున్నాను. '' అమ్మలగన్న యమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ – సురారులమ్మ చాల పెద్దమ్మ – కడుపారెడు పుచ్చిన అమ్మ, వేల్పుల మనమ్ముల నుండెడి దుర్గమ్మా మా యమ్మా '' అని చెప్పే మన సంస్కృతి. అమ్మా అంటే తప్పు పడితే దానికి మరొక ఇంటర్‌ప్రిటేషన్ ఇస్తే సభా సంప్రదాయం ఎక్కడ ఉన్నదీ ఒకసారి గమనించమని సోదరులను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ రోజు సభా సమయం ప్రజల కోసం – 80 రోజులుగా ప్రజలు ఆందోళన పడుతున్న విషయం విద్యుత్‌కు సంబంధించి ఉంది. ముఖ్యమంత్రి గారు పెంచిన ఛార్జీలను తగ్గిస్తారా, లేదా అని చెప్పవలసిన బాధ్యత వారి పైన ఉంది. కాని ఈ అనవసర చిన్న చిన్న వివాదాల వల్ల ప్రజలు ఎదురు చూస్తున్నటువంటి విషయం రావడం లేదు. పెంచిన విద్యుత్ ధరలు తగ్గింపు జరగడం లేదు. ముఖ్యమంత్రి గారు ఈ విషయం నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు. పెంచుతారో, తగ్గిస్తారో చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారి పైన ఉంది. అది మర్చిపోయి, రాజశేఖర రెడ్డి గారు క్షమాపణ చెప్పాలి, ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పాలి అన్నదాని కోసం చూడడం లేదు. ఆంధ్ర ప్రజలు చూసేది విద్యుత్ ఛార్జీల భారం ఎక్కువ ఉంది, దానిని రోల్ బ్యాక్ చేస్తారా, లేదా అని దాని కోసం చూస్తున్నారు. వారి మీద పెట్టిన కేసుల గురించి అడుగుతున్నారు. ముఖ్యమంత్రి గారు రోజా చెబుతున్నారు. ప్రజలు చూడడం కాదు – రోజా తింటున్నారు 105 లాఠీ ఛార్జీలు. కేసులలో ఉన్నారు. అందుకని పెంచిన ధరలను తగ్గిస్తారా, లేదా అని తమరి ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I feel it my duty to react because the existence of this august House is at stake. I draw your attention to Page 247 of Kaul and Shakdher. 'Examples of speeches and writings which have been held to constitute breach of privilege and contempt of the House may be categorised as under: Reflections on the House. Reflections on the character and impartiality of the Speaker in the discharge of duties. Reflections on Members in the execution of their duties. Reflections on Members serving on a Committee of the House. Reflections

on the conduct of the Chairman of a Committee of the House'. These are considered to constitute a breach of privilege and contempt of the House. Unfortunately, the Leader of the Opposition has been going on under this thing. There is only one thing under which the Leader of the Opposition, may, probably take refuge. I also draw your attention to Page 247 of Kaul and Shakder. 'Similarly, the House may not necessarily take serious notice of defamatory statement made by irresponsible persons.' If the Leader of the Opposition believes that he is irresponsible, then, I have nothing to add. This is my point, Madam.

Dr. P. SHANKAR RAO: It also applies to the Chief Minister.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- మేడమ్, ఈ హౌస్‌లో మీరు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక అయినప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున మేము కూడ మనసా, వాచా, కర్మణా సంతోషించాము. మేము అందరమూ కూడ మెంబర్లము. మీరు మాకు తల్లిలాంటి వారు. తల్లి, అమ్మా అంతా ఒక్కటే. అమ్మా అని మేము మిమ్ములను సంబోధించినప్పుడు మేము ఏమి అనుకుంటామంటే మీరు మీ పిల్లలను ఏ విధంగా చూస్తారో అలాగే ఈ హౌస్‌లో ఉన్నంతవరకు మీరు మా హక్కులను రక్షిస్తారు అనే భావనతో , ఆ విధంగా మిమ్ములను అమ్మా అని అంటున్నాము.

చివరకి నా కూతురు ఉంటే నా కూతుర్ని కూడ అమ్మా అంటాను. అక్కను కూడ అమ్మా అంటాము. అదే మన సంప్రదాయంగా వస్తున్నది. దానిని గోరంతలు కొండంతలుగా దానిని త్రవ్వి చూసేది కాదు. ఒకటి మాత్రం చాలా స్పష్టంగా చెబుతున్నాను. నిజంగా మేము పూర్తిగా నమ్ముతున్నాము. మీరు మాకు న్యాయం చేసే తల్లిలాంటి వారు. మాకు న్యాయం దొరకనప్పుడు, మాకు మైకు దొరకనప్పుడు, మా గొంతు నొక్కినప్పుడు తప్పకుండా మిమ్ములను మిమ్ములను గట్టిగా అడిగే హక్కు మాకు ఉంది. మా హక్కును రక్షించవలసిన బాధ్యత మీకు ఉంది. మీరు చాలా సీనియర్. మీకు చెప్పవలసిన అవసరం లేదు. ఏది ఏమైనా ఈరోజు బాధ్యత అన్నది ఒక్కరి పైనే ఉండదు. బాధ్యత అన్నది ప్రభుత్వాన్ని నడిపే అధినేతకు చాలా ఎక్కువగా ఉంటుంది. ఉండాలి . ఏ విధంగా నడుచుకోవాలి అన్నది వారికి చాలా ఎక్కువ బాధ్యత ఉంటుంది. మా బాధ్యత ఒక్కటే. మేము ఇక్కడ చెబుతున్నది ఈరోజు ఎనిమిది కోట్ల ఆంధ్ర ప్రజలు పడుతున్న ఇబ్బందిని ఇక్కడ ప్రతిబింబింప చేయడమే మా బాధ్యత. మా కర్తవ్యం . అది మేము నెరవేర్చక పోతే మేము తప్పు చేసిన వారం అవుతాము. ప్రభుత్వం తప్పుదోవలో పడుతున్నప్పుడు, చాలా మొండిగా ఉన్నప్పుడు, ఇది సరయిన పద్ధతి కాదు బాబూ మీ పద్ధతి మార్చుకోండి అని చెప్పే హక్కు మాకు ఉంది. ఈరోజు ఆంధ్ర రాష్ట్ర ప్రజల యొక్క సమస్య ఏదయితే ఉన్నదో దానిని పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించండి అని మేము అడుగుతున్నాము. మేము రోజా సీతారామ్ గారిని చూస్తున్నాము. వారికి ఇంకా పెద్ద పోర్టుఫోలియో ఇస్తే మాకేమీ అభ్యంతరం లేదు. కావాలంటే ముఖ్యమంత్రి గారిని ఇంకో విధంగా ఇంకొక చోటుకు పోయి అడగమనండి. ఈ హౌస్‌ను వాడుకోవద్దని చెబుతున్నాను.

శ్రీ పి. బాబూమోహన్(అందోల్):- మేడమ్ ఇంతకు ముందు కూడ మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు. మాట్లాడే టైమ్ లోనే గౌరవ సభ్యులు పోడియం దగ్గరకు వెళ్లే సరికి మాట్లాడలేకపోయాను.

(అంతరాయం)

మేకప్ వేసుకు రండి సార్ అక్కడ మాట్లాడుకుందాము.

ఇది చట్ట సభ అని ఇంతకుముంది గౌరవ రాజశేఖర రెడ్డి గారు చెప్పారు. ఇది చట్ట సభ, సభా గౌరవం, హక్కులు అని అందరూ చెబుతున్నప్పుడు నాకు చాలా సంతోషం వేసింది. నేను మొదటి సారి ఎం .ఎల్ .ఎ అయినప్పుడు నేను అసెంబ్లీకి వచ్చినప్పుడు, అంతకు ముందు కూడ కొన్ని సభలలో పాల్గొనే ముందు పొలిటికల్ లీడర్స్ ఎమ్.ఎల్.ఏలను, ఎమ్.పి లను చూస్తే నేను భయపడేది. ఎందుకంటే సినిమాలో నేను ఎమ్.ఎల్..ఏ వేషం వేసినా అది కరక్టే అనుకోండి. నేను దానిలో అక్కడ కొంచెం కామెడీ మాట్లాడినా, ఏదయినా వక్రీకరించి సర్‌కాస్టిక్‌గా మాట్లాడినా, నిజమైన ఎమ్.ఎల్.ఎ ను చూసినప్పుడు – అరె నేను కొంచెం ఇలా మాట్లాడాను అని కొంచెం ఇబ్బంది ఫీల్ అయ్యేవాడిని. ఇక్కడకు నేను ఎమ్.ఎల్.ఏ గా వచ్చినప్పుడు కొందరు నన్ను ఒక ప్రశ్న వేశారు. బయట సినిమాలో ఎమ్.ఎల్.ఏ గా వేషం వేసిన దానికి ఇక్కడా ఎలా ఫీల్ అయ్యావు అని.

(అంతరాయం)

దయచేసి వినండి సర్. అప్పుడు నేను ఇబ్బంది పడింది కరక్టు కాదేమో. ఎందుకంటే నేను ఎమ్.ఎల్.గా వేషం వేసి ఫీల్ అయ్యానేమో కాని ఇక్కడకు వచ్చిన తరువాతి ఈ పరిస్థితి చూసి నేను చేసింది 10 శాతం మాత్రమే 90 శాతం బెటర్ అని ఫీల్ అయ్యాను.

ఇప్పుడు ఇక్కడ ముఖ్యంగా అమ్మా అనేది తప్పు కాదు అంటున్నారు. అయితే మనం మాట్లాడే భాషలోనూ, రాసే భాషలోనూ కూడా తేడా ఉంటుంది. SUN ( సన్ )-SON ( సన్ ) రెండిటి ఉఛ్ఛారణ ఒక్కలాగే ఉంటుంది. కాని సందర్భోచితంగా ఉఛ్చరిస్తాము. ఆయన, ఆమె, అమ్మా అని ఇవి అనవచ్చా అన్నారు. ఇప్పుడే నర్సింహయ్య గారు అమ్మలగన్నయమ్మ అంటూ ఒక పద్యం చదివారు. కాని దానిని పలికే విధంగా పలికితే బాగానే ఉంటుంది. కాని దానిని విడదీసి ★★ అని అంటే తేడా వస్తుంది. అలాగే ★★** అని అంటే తప్పు కాదా అధ్యక్షా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి శ్రీ బాబూ మోహన్ వాడిన పదజాలంపై తీవ్ర అభ్యంతరం )

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఆ భాష ఏమిటి?

1.00

శ్రీ పి. బాబూ మోహన్: మాట విడదీసి అన్నాను. నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్ )

నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను.

( కాంగ్రెస్ మహిళా సభ్యులు స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లారు )

మేడమ్ స్పీకర్: ఆయన విత్‌డ్రా చేసుకుంటున్నానన్నారు కదా.

( మహిళా సభ్యులు తమ నిరసన వ్యక్తం చేస్తూ
చెవులు మూసుకున్నారు )

మీరు మీ స్థానాల్లో కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

( ఈ సందర్భంలో సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు )

శ్రీమతి కొండా సురేఖ: మాకు మాట్లాడే అవకాశం యివ్వండి మేడం . ఒకరు మాట్లాడుతూ ' నీ అమ్మ ' అనడం, ఇవన్నీ ఏమి మాటలు? అరుణ గారి నేమ్ వచ్చింది. ఆమెకు అవకాశం యివ్వండి .

---

** Expunged as ordered by the Chair

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, అమ్మా అనే పదం ఆంధ్ర దేశంలోనే కాకుండరా అన్ని దేశాల్లో కూడా అత్యున్నతమైన గౌరవం గల పదం .

( ఇంటరప్షన్స్ )

హిందీలో 'మా ' అంటారు. ఇంగ్లీష్‌లో 'మాం ' అంటారు. మనం అమ్మా అంటాము. మా నాయకుడు, ముఖ్యమంత్రి గారు కూడా రాయలసీమ నుండి వచ్చినవారే. ' అండీ, మీరు ' అనే పదాలు మా మాతృ భాష కాదు, ఎరువు తెచ్చుకున్నాము. ' ఏమన్నా, ఏమక్కా, ఏమమ్మా ' అనే పిలుస్తాము. మిమ్ములను మర్యాదగా ' ఏమమ్మా ' అని పిలిచిన దానికి వారు రాద్ధాంతం చేస్తున్నారు. సభను తప్పు దారి పట్టించడానికి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకుండా , టాపిక్‌ను డైవర్ట్ చేయడం కోసం ఈ విధంగా చేస్తున్నారు. బాబూ మోహన్‌గారు సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకునే విధంగా ' నీ అమ్మ ' అనడం క్షమించరాని విషయం .

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు )

తప్పకుండా గౌరవ సభ్యుడు బాబూ మోహన్‌గారు ఈ సభకు, మహిళలకు అపాలజీ చెప్పాలి. ముఖ్యంగా మహిళలకు అపాలజీ చెప్పాలి. గౌరవ మంత్రివర్యులు సీతారాం గారు నా పేరు మెన్షన్ చేశారు. వారు కూడా మాట్లాడుతూ 'అమ్మా' అనే సంబోధించారు. నా పేరు కూడా తెచ్చారు. మిమ్ములను మనస్ఫూర్తిగా ఎంతో సంతోషంగా మా మహిళలందరం స్పీకర్‌గా ఎన్నుకోవడం జరిగింది. మా హక్కులను తమరు పరిరక్షించలేకపోతున్నారని చెప్పుకోవడం జరిగింది. మీ చైర్‌ను, మిమ్ములను అగౌరవపర్చాలనే వుద్దేశం ఏమాత్రం లేదు. గౌరవమంత్రివర్యులు సీతారాం గారు మాట్లాడుతూ ' అమ్మా 'అనే పదం మంచిది కాదు అంటూనే ' ఏమమ్మా ' అన్నారు. ' మీ నాన్న వున్నారా? నీ అమ్మ మొగుడున్నాడా ' అనే పదాలు ఒకటేనా అన్నారు. వారు అసభ్యకరమైన పదాలు వాడారు. వారు తప్పకుండా సభకు క్షమాపణ చెప్పితీరాలి అధ్యక్షా. వారు ఇష్యూను డైవర్ట్ చేయడానికి చూస్తున్నారు. పెంచిన కరెంట్ ఛార్జెస్ తగ్గిస్తారా, లేదా అని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. ప్రజలందరి కోసం, వారిని కాపాడడం కోసం విద్యుత్ ఛార్జెస్ తగ్గించండని మేము కోరితే , వారు సభను తప్పుదారి పట్టించడం మంచిది కాదు. వారు తప్పకుండా సభకు క్షమాపణ చెప్పాలి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నేను బాబూ మోహన్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు తెలిసి గానీ తెలియకగాని మాట్లాడినప్పుడు, అది అసభ్యంగా వున్నప్పుడు కరెక్టు చేసుకోవడం మంచి పద్ధతి. బాబూ మోహన్ గారిని తమ విచారం వ్యక్తం చేయవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

ఇప్పుడు మనం చూశాము అధ్యక్షా. ఈ హౌస్‌లో తొందరపడి మాట్లాడినందుకు తమ విచారం వ్యక్తం చేయడు, క్షమాపణ కోరడం జరిగింది. అరుణ గారు ఒక మహిళ అయి వుండి కూడా ఉచ్చరించరాని పదం ఉచ్చరించారు. అదే మాట రిపీట్ చేసినందుకు వారు అపాలజీ చెప్పవలసిన అవసరం వుంది. వారు ఆ మాట
మాట్లాడకుండా వుండి వుంటే సభా గౌరవం వుండేది.

శ్రీ పి. బాబూ మోహన్: అధ్యక్షా, నేను మాట్లాడుతూ sun సన్, son సన్ అనే పదాలను సందర్భోచితంగా వాడితే బాగుంటుందని అన్నాను. నా స్పీచ్ పూర్తి కాలేదు. పదాలను విడదీస్తే విపరీతార్థాలు వస్తాయని చెప్పాను. ★[1] అనడంలో ★★ ' అనడంలో తేడా వుంటుంది. ★★★ ' అని అడగడం సాంప్రదాయం కాదు. ★★ ' '★★ ' అనడంలో తేడా వుంది. అదే పదాలు విడదీసి చెప్పాను. ఒకవేళ తప్పయితే నేను విత్‌డ్రా చేసుకుంటాను . నేను సారీ చెబుతున్నాను. సభా మర్యాద పాటిస్తూ మాట్లాడమని అన్నాను. అమ్మా, సారీ .

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, సందర్భాన్ని బట్టి, సర్కాస్టిక్ కామెంట్స్‌ను దృష్టిలో వుంచుకొని చూడాలి. 'అమ్మా ' అనే మాటలోని పవిత్రతను ఎవరూ ప్రశ్నించడం లేదు. 'ఏమమ్మా' లేదా 'స్పీకర్ గారూ ' మొదలైన సర్కాస్టిక్ కామెంట్స్ చేయవద్దని ఈ సభ తాలూకు మొత్తం అభిప్రాయంగా నేను అనుకుంటున్నాను అధ్యక్షా. ఇప్పుడు నేను ఏదయితే ప్రస్థావించానో దానిలోని 'అమ్మా ' అనే భావానికి సంబంధించి వ్యంగ్యంగా వస్తే తప్పకుండా విచారం వ్యక్తపరుస్తున్నాను.సభాగౌరవ మర్యాదలను కాపాడడం కోసం ఈ విధంగా నా విచారం వ్యక్తం చేస్తున్నాను. బాధ్యత గలిగిన ప్రతిపక్ష నాయకులు ఏదయితే అన్నారో , దానికి సంబంధించి కూడా క్షమాపణ చెప్పి సభా గౌరవాన్ని కాపాడాలని తమ ద్వారా కోరుతున్నాను.

1.10

శ్రీమతి గల్లా అరుణకుమారి:- అధ్యక్షా, వారు అన్న మాటను గుర్తు చేశాను అంతే. దీనికి ముఖ్యమంత్రిగారు నన్ను క్షమాపణ చెప్పమని అనడంలో అర్థమే లేదు. ఎవ్వరినయినా అడగండి . క్షమాపణ చెప్పవలసిన అవసరమే లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను అరుణకుమారిగారికి, సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఏమి చెప్పానంటే ఎవ్వరయినా అసభ్య పదజాలాలు వాడితే అవే చెప్పవలసిన అవసరం లేదు. నోటితో ఉచ్ఛరించడానికి వీలు లేని మాటలు మాట్లాడారని చెబితే ఫరవాలేదు కానీ వారు ఒక మహిళగా వుండి ఆ పదాన్ని రిపీట్ చేసి ఏ మాత్రం క్షమాపణ చెప్పనని అనడం మంచిది కాదు. అది వారికే వదలి పెడుతున్నాను.

నేను ఆ ఇష్యూ మీద ఏమీ మాట్లాడను. ప్రజలే అర్థం చేసుకుంటారు.

డా. ఎం .వి. మైసూరారెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్.

మేడమ్ స్పీకర్:- ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్?

డా. ఎం .వి. మైసూరారెడ్డి:- మేడమ్ స్పీకర్ , ముఖ్యమంత్రిగారు సభా సాంప్రదాయాలను బట్టి మంచి భాష వాడాలని అనడం చాలా సంతోషకరం . మరి బాబూ మోహన్‌గారు సారీ చెప్పినప్పుడు వారు ఉచ్ఛరించిన పదజాలాన్ని ఒక్కమారు వారు టేపులో వింటే బాగుంటుంది. అదంతా ప్రజలు విన్నారు. అది రిపీట్ చేయమంటే చేస్తాను. కానీ మరల వారు నన్ను సారీ చెప్పమని అంటే కష్టమవుతుంది. రిపీట్ చేయమంటే చేస్తాను. ఆయన మాట్లాడిన అసభ్య పదం ఈ సభలో మాట్లాడవలసినది కాదు. ఆ పదం సినిమాలో అయితే సరిపోతుందేమో. ఈ సభలో మాట్లాడడం అనేది అంత సమంజసమయినది కాదు. వారికి వినడానికి సంతోషకరంగా వుంటే వినమనండి. రికార్డులు తెప్పించుకుని చూడమనండి .

మేడమ్ స్పీకర్:- ఆ పదాన్ని రికార్డుల నుంచి తొలగిస్తున్నాను.

[1] Expunged as ordered by the Chair

శ్రీ వై. రామకృష్ణుడు:- మేడమ్ స్పీకర్, దాదాపు ఉదయం నుంచీ కూడా వివిధ రకాలైన పదాలు వాడాము. ఆ పదాలను వాడిన వాళ్లు దానికి సంబంధించినంతవరకు చాలా మంది విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. కొంత మంది జవాబు కూడా చెప్పారు. మేము మొదటి నుంచీ అడుగుతున్నది ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఛైర్‌ను ఉద్దేశించి వాడిన పదాన్ని విత్‌డ్రా చేసుకోవడం కానీ, క్షమాపణ చెప్పడం కానీ జరగలేదు. అది చెప్పినట్లయితే నెక్స్ట్ సబ్జెక్ట్‌కు వెళ్లడానికి మనకు అవకాశం వుంటుందని కోరుకుంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:- మాటి, మాటికి చెప్పినదే 10 సార్లు చెబితే అబద్ధం నిజం అవుతుందనే నమ్మకం వున్న పార్టీ ప్రభుత్వం ఇది. నేను డెరోగేటరీగా గాని, అన్‌పార్లమెంటరీగా గాని ఏ కొంచెం కూడా వాడకుండగానే, వాడినావు, వాడినావు, వాడినావు, అని పది సార్లు గోబెల్స్ మాదిరిగా ప్రచారం చేసిచేసి 350 కోట్ల రూపాయలను ప్రచారం కోసం ఖర్చుపెడుతున్న ప్రభుత్వం మీది. షటప్ అండ్ సిట్ డౌన్ – సి .ఎం టు మెంబర్స్ అని ఇంత పెద్ద కేప్షన్‌లో ఇంతింత లావు అక్షరాలతో న్యూస్‌పేపర్లో వస్తే అది కనబడదా? అని అడుగుతున్నాను.

(అధికారపక్షం నుంచి అంతరాయం)

సి.ఎం .గారికి కరెంటు సమస్యపైన జవాబు చెప్పాలనే ఉద్దేశమే లేదు. 8 కోట్ల మంది ఈరోజు గుండెలు ఆగి చచ్చిపోతుంటే, వారిగురించి ఏ మాత్రం పట్టడం లేదా? ఛాన్స్ దొరికినపుడల్లా, నోర్మూసుకో, షటప్ అండ్ సిట్ డౌన్ అని అంటారు. సి.ఎం గారు ఇవి మాట్లాడితే చాలా బాగున్నాయి, అందంగా ఉన్నాయి, అన్నింటికంటె ముందు సి.ఎం .గారు మాట్లాడిన మాటలకు ఆయన సారీ చెప్పమనండి. నేనైతే చాలా క్లియర్‌గా చెప్పాను . ఒక్క డెరోగేటరీ మాట కుడా మాట్లాడలేదు, కావాలంటే రికార్డులు వెరిఫై చేయండి, నేను వస్తాను, ఏ కొంచెం డెరోగేటరీ మాట మాట్లాడాను అంటే, నేను దేనికైనా సిద్ధమే, కాని నేను మాట్లాడలేదని చెబుతున్నాను. ముందు సి.ఎం .గారు తాను మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పమనండి. అంతేగాకుండా, ముఖ్యంగా 8 కోట్ల ఆంధ్రులు ఎదురుచూస్తున్న కరెంటు ఛార్జీల విషయంలో ధరలు రోల్ బ్యాక్ చేస్తామని చెప్పమనండి.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడుః- అధ్యక్షా, ఈ హౌస్‌లో ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఏవిధంగానైనా సరే ఈ హౌస్‌ను డైవర్ట్ చేయడానికి ఉదయం నుంచి ప్రయత్నం చేస్తున్నారు . నేను కూడా ఉదయం నుంచి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.. ఆవిధంగా ఉన్నపుడు సభలో ఉదయం రామకృష్ణుడు లేచినపుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు చాలా క్లియర్‌కట్‌గా తమరు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని ఛైర్ పైన ఆరోపణ చేయడం, సర్‌కాస్టిక్‌గా మాట్లాడడం అలవాటైపోయింది. దీనిపైన శ్రీనివాస్‌గారికి, ఇంద్రసేనారెడ్డిగారికి గొడవ వస్తే, కాంగ్రెస్ సభ్యులంతా పోడియం వద్దకు వచ్చి ఆ సబ్జెక్ట్‌ను డైవర్ట్ చేయడానికి విపరీతంగా ప్రయత్నం చేశారు. వెంకటరెడ్డిగారు లేచినపుడు, కూర్చోవయ్యా అని నేనంటే, దాన్ని కుడా ఒక ఇష్యూ చేశారు. సురేఖ గారిని అవమానం చేశానని, దాన్ని కూడా ఇష్యూ చేశారు. ఆవిధంగా సబ్జెక్టును డైవర్ట్ చేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇపుడు ఇక్కడికి ఏదో ఒక పేపర్‌ను తీసుకొచ్చి, నేను అన్నానని ఆ పేపర్‌ను చూపిస్తున్నారు, నేను అనలేదని చెబుతున్నాను . ప్రతిపక్ష నాయకుల మాదిరిగా సభ అంటే నాకు అగౌరవం లేదు. నేను ఏదైనా అంటే బేషరతుగా దాన్ని విత్‌డ్రా చేసుకుంటాను . నేను భేషజానికి పోయేవాణ్ణి కాదు. రాజశేఖర్‌రెడ్డి మాదిరిగా నేను కావాలని వేధించే పరిస్థితికి రాను, అది నా సంస్కారం కాదు. ఏ దో కొన్ని పేపర్లు వ్రాసాయని చూపించారు, దాన్ని నేను ఎనలైజ్ చేసుకుంటాను. నర్సింహయ్య గారిని నేను కించపరిచినట్లు పేపర్లలో వ్రాసివుంటే అందుకు నేను విచారం వెలిబుచ్చుతున్నాను. ఎవరైనా కావాలని నాపేరు పెట్టి వ్రాసినా, అది నా తప్పు కాకపోయినా విచారం వ్యక్తం చేస్తున్నాను. బాధపడ వద్దని నర్సింహయ్య గారిని నేను ఒక శాసనసభ్యునిగా కోరుతున్నాను.

ఈ సభా హక్కులనేవి అందరికీ వున్నాయి. నాలుగు రోజుల నుంచి నేను కూడా తమరి అనుమతిని కోరుతున్నాను, ప్రజలు నన్ను ఎన్నుకున్నారు. వారిని(కాంగ్రెస్ పార్టీ సభ్యులను) ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నుకున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా వారిని ప్రజలు ఎన్నుకున్నపుడు అడగడం వారి ధర్మం, చెప్పడం నాధర్మం . ఈరోజు ఈసభలో బాబూమోహన్‌గారు ఒక విషయం అన్న తర్వాత సభను వాయిదా వేసి, మళ్లీ సమావేశపరచి క్లారిఫికేషన్స్ ఇచ్చుకున్నాం .. రాజశేఖర్‌రెడ్డిగారు రెండున్నర గంటలు, మైసూరారెడ్డిగారు ఒకటిన్నర గంట, ఇంకొకరు ఇంకోగంట, ఇలా అయిదు గంటలు మాట్లాడి, ఒక్క నిమిషంలో ప్రభుత్వం విద్యుత్ ధరల విషయంలో రోల్ బ్యాక్ కావాలని అంటున్నారు. 8కోట్ల జనాభాకు జవాబు చెప్పే బాధ్యత నామీద ఉంది, అదేమాదిరిగా ఎం .ఎల్ .ఏ లకు సమాచారం ఇవ్వకుండా చేసే హక్కు మీకు లేదు. వారికి సమాచారం యివ్వవలసిన అవసరం నాకున్నది. ఈరోజు ప్రజలు నన్ను ఎన్నుకున్నారు, వారికి నేను సమాధానం చెప్పాలి. ప్రజలు యిచ్చిన హక్కును మీరు తీసేయలేరని తెలియజేసుకుంటున్నాను .

ఈ హౌస్‌లో మీరు 24 గంటలు చెప్పడం కాదు, సమాధానం కావాలంటే, సమస్యలు పరిష్కారం కావాలంటే, నాకు కూడా అవకాశం యివ్వాలి, ముఖ్యమంత్రిగా నేను సమాధానం చెప్పాలి, ఒక సభానాయకునిగా నేను సమాధానం చెప్పాలి. దానిపైన మీరు మళ్లీ చర్చించాలి. ఇప్పటికే అయిదు గంటల సమయం అయిపోయి ఇపుడు ఒక్క నిమిషం వృధా అయితే ఏదో అయిపోయిందని మాట్లాడారు. అయిదు గంటల సమయాన్ని మీరు వృధా చేశారు, దీనికి సమాధానం ఏమి చెబుతారు? ఒక్క రోజు కాదు, నాలుగు రోజులు ఈవిధంగా చేసారు. వారే 13 రోజులు పార్లమెంటులో సభను స్తంభింప చేశారని వారే అన్నారు . మేము కూడా ఇక్కడ సభను స్తంభింపజేస్తాం, రూలింగ్ పార్టీ వారు చూస్తూ వుండాలి అనే పద్ధతి మంచిది కాదు. ప్రధాన ప్రతిపక్షాలు తాము ఏమి చెప్పినా ప్రభుత్వం చేయలేదనేది చాలా దారుణమని తెలియజేసుకుంటున్నాను. ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానపరచినట్టున్నది. ప్రజాసమస్యలపై స్పందించడంలో వారికంటె ఎక్కువ ఆసక్తి మాకున్నది, వాటి విషయంలో వెనక్కి పోయే సమస్యే లేదని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు నేను కోరేదేమంటే, స్పీకర్‌గా తమరు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అంటూ, ఛైర్‌ను అవమానపరిచే విధంగా ప్రవర్తించడం భారతదేశంలో ఇంతవరకు ఏ సభలో కూడా ఈమాదిరిగా మాట్లాడిన సందర్భాలు లేవు. దానికి విచారం వ్యక్తం చేయకుండా వారు ఈరోజు మాట్లాడుతున్నారంటే, కావాలని దౌర్జన్యంతోనో, బెదిరించో ఈ సభను నడపాలని చూస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. సభాసాంప్రదాయాలను కాపాడుదాం .

మ. 1.20

సభ సంప్రదాయాలు కాపాడదాం . మనలను మనం గౌరవించుకుందాం .అధ్యక్షులను గౌరవించుదాం . దయచేసి, ఈ కార్యక్రమం కంప్లీట్ చేశాక, నేను సమాధాం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఈరోజు 5వ రోజు. సభలో సమాధానం చెప్పనీయకుండా, ఏమీ వినకుండా, అడ్డు చెప్పడం మంచిది కాదు. నేను వేరే రాష్ట్రం గురించి మాట్లాడితే మాట్లాడకూడదని అంటారు. మీరు మాత్రం భారతదేశం మొత్తం కంపేర్ చేయవచ్చు. వేరే దేశంతో చేయవచ్చు. మీరేం మాట్లాడినా ఫరవా లేదు. ఈ ధోరణి విడనాడాలి. ప్రతిపక్ష నాయకుడు సభా గౌరవాన్ని కాపాడాలి, అందరూ కాపాడాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీనివాస్ గారిని చూశాం, చాలా సంతోషం. బయటకు పోయి వచ్చి కరెక్టు చేసుకుని కనీసం ఏదో 'స్లిప్ ఆఫ్ ద టంగ్ ' అని హుందాగా అన్నారు. అటువంటివారు కొంతమంది మీలో ఉన్నారు. మీ లీడరుకు చెప్పండి, సభ గౌరవం నిలబెట్టడం కోసం ముందుకు పోవాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: There is an announcement.

I nominate the following members to be the members of the Committee on Amenities under my Chairmanship:

{Interruptions}

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- నా పేరు ఇన్నిసార్లు తీసేక నాకు అవకాశం ఇవ్వరా? స్పీకరు గారూ, ఈవేళ నిజంగా దయచేసి గమనించండి. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన 8 కోట్ల మంది గమనిస్తున్నారు. ఏమాత్రం ఇష్యూ కాని ఒక ఇష్యూని తీసుకొచ్చి, ' అమ్మ 'అ ని పిలిచిన దానిని ...

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

Can you bring the House to order? అధ్యక్షా, ఏ మాత్రం మిమ్ములను అవమానకరంగా పిలవకపోయినా, 'అమ్మ' అని పిలిచిన ఒక విషయాన్ని తీసుకువచ్చి గడచిన రెండు గంటలుగా అసెంబ్లీ సమయం వృధా చేస్తున్నది ఎవరో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పూర్తిగా చూస్తున్నారు. మేము 'అమ్మ' అన్నదానిని తప్పు అని అన్నవాళ్లు, ఈ హౌసులోనే ధర్మారావు గారనే కాంగ్రెసు పార్టీకి చెందిన డెప్యూటీ స్పీకరు గారిని కొట్టడం, కుదేసి కూర్చోబెట్టడం -- గురివింద గింజ నీతి తప్ప మరేదీ కాదు. ఆరోజు చేసింది తమరు, తమ పార్టీ వాళ్లూ కాదా? ఒక్కసారి దయచేసి చెప్పండి. చంద్రబాబుగారు జనరల్ సెక్రటరీగాను, తెలుగుదేశం పార్టీకి ప్రధాన కార్యదర్శిగానూ ఉన్నారు. ఆరోజు నాకు గుర్తున్నంత వరకూ పార్టీనాయకులు లేరు, ఎన్టీ రామారావు గారు లేరు గానీ ...

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

మీ ముఖ్యమంత్రి గారు మాట్లాడినపుడు మేము ఊరుకోవాలీ, మేము మాట్లాడేటప్పుడు అవకాశం ఇవ్వరా? ఇదేనా పద్ధతి? డెప్యూటీ స్పీకరు ధర్మారావు గారిని చంద్రబాబునాయుడు గారు, వారి పార్టీ నాయకులు కుర్చీలో కుదేసి, కొట్టినపుడు లేని బాధ ఈవేళ వచ్చిందా? కేవలం ఇష్యూని డైవర్టు చేయడం కోసం తప్ప మరేదీ లేదు. ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన 8 కోట్ల మంది చూస్తున్నారు. ఈవేళ జవాబు పూర్తిగా చెబితే, సాయంత్రం నాలుగున్నర గంటలకి 11వ ఫైనాన్సు కమిషన్‌కి సంబంధించిన ఏకగ్రీవ తీర్మానం తీసుకువచ్చేదానికి ప్రయత్నం చేస్తూ వుంటే, రాష్ట్ర ప్రభుత్వ ఇంటరెస్టుకి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ పని చేస్తున్నదని అనిపించడానికి వీరు నాటకాలు ఆడుతున్నారు తప్ప మరేదీ కాదు. ఒక్క ముక్కలో జవాబు చెప్పవచ్చు. పూర్తిగా అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రజలు పూర్తిగా వాచ్ చేస్తున్నారు. రోల్ బ్యాక్ చేయాలని ఘోషిస్తున్నారు. దయచేసి ఆలోచించండి. అధ్యక్షా, ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి ముఖ్యమంత్రిగారికి సమాధానం చెప్పడానికి బోలెడంత సమయం ఉంది. కనీసం పది నిముషాలు అనర్గళంగా మాట్లాడేరు. ఒక్క మాట 'రోల్ బ్యాక్ ' చేస్తున్నాను అని చెబితే, సమస్య అనేది లేనే లేదు. ఇది మాకోసం చేస్తున్నది కాదు, రాష్ట్ర ప్రజల యొక్క ఇబ్బందులను గురించి ఆలోచన చేస్తున్నాము. వారి కోసమే పోరాడుతున్నాం . మరొకటి కాదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇంకొక మాట. ఇందాకా ఏ విధంగా అయితే రికార్డులు పరిశీలించారో అదే విధంగా రికార్డులు పరిశీలించండి. నేను ఏ విధంగా అసెంబ్లీ పని చేస్తోందో దాని విషయంగా మాట్లాడేనే తప్ప మరొకటి కానే కాదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am on a point of order, Madam. What is this monologue? Just because he is a Leader of the Opposition, he cannot go on monologue like this continuously.

డా .వై.ఎస్ . రాజశేఖరరెడ్డి :- నాకు అవకాశం ఇచ్చేక మరొకరికి ఎట్లా ఇస్తారు? సాయంత్రం 11వ ఫైనాన్సు కమిషనుకు సంబంధించిన దానికి ఏకగ్రీవంగా ఒక తీర్మానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తే కాంగ్రెసు పార్టీ అడ్డు పడే ప్రయత్నం చేస్తోందని

అనిపించడానికి ఈ కార్యక్రమం చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలనుకుంటే ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి ఇప్పటి వరకూ 5 గంటలపాటు కావాలసినంత సమయం ఉండింది. లేదా ఇప్పుడు చెప్పమనండి, రెండు నిమిషాలు చాలు. మేము ఏమీ మాట్లాడం . ముఖ్యమంత్రి గారిని 'రోల్ బ్యాక్ ' చేస్తున్నామని చెప్పమనండి. తర్వాత ఆయన ఇష్టం వచ్చినట్లు ఇతర రాష్ట్రాల పవర్‌తో కంపేర్ చేసుకోమనండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, in this House there is a business going on. There is a devioation now. When a point of order is raised, it should be about the situation that happened at the moment. This is exactly what I am trying to say. The situation at the moment or the interpretation of the rules, the Constitution and the business ....అధ్యక్షా, ఇవన్నీ మరచిపోయి మొనోలాగ్‌గా వెళ్లిపోతూ, ఛెయిర్ పైన రిఫ్లెక్షన్సు....What happened in the VI Assembly when he was a legislator and I too was a legislator? Definitely it is history. అధ్యక్షా, ఇవన్నీ విడిచిపెట్టి తమరిని అవమానం చేసిన తర్వాత, గౌరవ సభ్యులు అందరూ క్షమాపణ కోరాలని రిక్వెస్టు చేశాక అసలు Nothing of the kind of monologue can be allowed. Is this the way the Leader of the Opposition expected to behave? Has he quoted Kaul and Shakdhar? Has he quoted the rules? Nothing. మేము చెప్పిందే వేదం అనుకుంటే, ఇది తప్పని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. Let us behave as responsible Parliamentarians. Let us behave like good Parliamentarians.

Dr.M.V.MYSOORA REDDY: What is the point of order in this? Please give ruling, Madam.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Do you want me to read the whole rule? Rule 302{1}." A point of order shall relate to the interpretation and enforcement of these rules or such articles of the Costitution as to regulate the business and shall raise a question which is within the cogniance of the Speaker.

మ .1 30

SRI P. ASHOK GAJAPATHI RAJU: Yes. I am reading all the rules, because my good friend Sri Mysoora Reddy had asked for them.

(2) A point of order may be raised in relation to the business before the House at the moment:

Provided that the Speaker may permit a member to raise point of order during the interval between the termination of one item of busines and the commencement of another if it relates to maintenance of order in or arrangemnt of business before the House.

(3) Subject to conditions referred to in sub-rules (1) and (2) a member may formulte a point of order and the Speaker shall decide whether the point raised is a point of order and if so give his decision thereon, which shall be final.

(4) No debate shall be allowed on a point of order,but the Speker may, if he thinks fit hear members before giving his decision.

(5) A point of order is not a point of privilege.

(6) A member shall not raise a point of order:

(a) to ask for information; or
(b) to explain his position; or
(c) when a question on any motion is being put to the House; or
(d) which may be hypothetical; or

(e) that Division Bells did not ring or were not heard.

The whole gamut of the rules I am trying to bring across.

Madam Speaker, what happened in the 10th Assembly upto 1st Assembly can definitely not be a Point of Order.

MADAM SPEAKER: Please hear me.

ఏది ఏమైనప్పటికీ, ఇది నాకు సంబంధించిన విషయం . మీరు ఒకరు ఇంకొకరి పైన అనుకోవలసిన అవసరం లేదు . సభ్యులు ఏదయినా మోటివ్ యాట్రిబ్యూట్ చేస్తు మాట్లాడినా, లేక ఇంకొక రకంగా మాట్లాడినా అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను . సాయంత్రం 4 .30 లకు పదకొండవ ఫైనాన్స్ కమిషన్ చర్చ జరగాలని అనుకొన్నాము . గౌరవసభ్యులు ఒప్పుకొంటే జరుగుతుంది కాబట్టి వారి వారి అభిప్రాయాలు చెప్పాలని కోరుతున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఈ సబ్జక్టు పూర్తి కానివ్వండి, తరువాత ప్రారంభం చేసుకొందాము . సాయంత్రం కావాలంటే , రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి ఎటువంటి కోపరేషన్ కావాలన్నా మేము సహకరించడానికి సిద్ధంగా వున్నాము . ఇంతకుముందే చూసాము . పెరిగిన విద్యుత్ చార్జీలకు సంబంధించి ముందు చెప్పమనండి.. రోల్ బ్యాక్ చేయమని చెప్పండి . ఎన్ని రకాలుగా కోపరేషన్ చేయమన్నా చేస్తాము . దానికి సంబంధించి , ఇక ఈ 11వ ఫైనాన్స్ కమిషన్ విషయానికి యునానిమస్‌గా రిజల్యూషన్ రావాలంటే, ఇంకా 19వ తేదీ వరకు సమయం ఉంది . ఈరోజు సాయంత్రం కాకుండా రేపు పెట్టుకొందాము . అంతకంటే ముందు ఈ కార్యక్రమం పూర్తి చేయించండి . రోల్ బ్యాక్ అని ఒకమాట చెప్పించండి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, 9వ తేదీన బిఏసిలో ఇది రాష్ట్రానికి సంబంధించిన మేజర్ ఇష్యూ కాబట్టి , ఈ 11వ ఫైనాన్స్ కమిషన్ వలన రాష్ట్రానికి రావలిసిన రాబడి తగ్గిపోతుంది, వెంటనే హౌస్‌లో డిస్కషన్ చేసి ఏదయినా ఒక యాక్షన్ తీసుకొంటే సరి పోతుంది, లేకపోతే మొత్తం రాష్ట్రానికి ఇబ్బంది వస్తుందని అనుకొన్నాము . మనమంతా దీనిని గురించి చర్చించాలి దీని గురించి చర్చించేందుకు అన్ని అపోజిషన్ పార్టీలు నిన్న 16వ తేదీ కలవాలని అనుకొన్నాము . నిన్న ముఖ్యమంత్రి గారిని కలిసినపుడు, పెద్ద అపోజిషన్ పార్టీ అయిన కాంగ్రెస్, సిపిఎం నుండి నర్సింహయ్యగారు రాలేదు . ఇది అందరికీ సంబంధించిన విషయం కాబట్టి వారిని కూడా కాన్ఫిడెంట్‌లోకి తీసుకొని పోవాలి . దానికి శ్రీ వై రామకృష్ణుడు వారిని కలిసి మాట్లాడిన తరువాత వారిని కూడా కాలుపుకొని హౌస్‌లో డిస్కస్ చేయాలని అనుకొన్నాము వారు 19వ తేదీ అని సజెస్టివ్‌గా చెబుతున్నారు కనుక మిగతావారితో కూడా మాట్లాడి, ఇక్కడ కాకపోతే ఒక రూములో నయినా కూర్చొని మాట్లాడి ఒక డేటు ఫిక్స్ చేసి ఆ రకంగా చేయాలి . ఈవినింగ్ సెషన్‌లో ఇదేవిధంగా చర్చించే పరిస్థితయితే మనం కూర్చోవలసిన అవసరం లేదు . ప్రత్యేకంగా 11 వ ఫైనాన్స్ కమిషన్ గురించి బిఏసి లో అనుకొన్నాము కాబట్టి అది మాత్రమే డిస్కస్ చేయడానికి సాయంత్రం పిలవండి . ఈ మూడురోజుల నుండి నడుస్తున్న విధంగా కొనసాగితే మిగతా సమయం వృధాచేసి ఇక్కడ కూర్చోవలసిన అవసరం లేదని మా అభిప్రాయం .

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this Resolution has to be passed unanimously. So, I think, all the political parties including the Opposition Leader should agree for the same. Then only we can have a discussion. I leave it to your wisdom.

శ్రీ ఎన్ . నర్సింహయ్య : అధ్యక్షా, ఈ 11వ ఫైనాన్స్ కమిషన్ గురించి మాట్లాడే ముందు, ఇది మొత్తం దేశానికి సంబంధించిన సమస్య . ఏది ఏమయినా రాష్ట్రానికి రావలసిన ఆదాయం రప్పించడం కోసం మాపార్టీ సుముఖంగా ఉంది . మిగిలిన రాష్ట్రాలకు తక్కువ వచ్చింది ఎక్కువ వచ్చింది అనే సమస్య కాకుండా, మిగిలిన రాష్ట్రాలతో యూనిటీని తీసుకొని రావడానికి మాట్లాడడానికి అవకాశం ఉంటుంది . నేషన్‌వైడ్‌గా తీసుకొని రావలసిన సమస్యగా ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి . ఇకపోతే 80 రోజుల నుండి తలలు పగులుతున్న విద్యుత్ ఆందోళన గురించి ఒక్కసారి ఒకమాట చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, దీని గురించి మొదటిరోజు బిఏసిలో మాట్లాడుకొన్నాము. బిఏసిలో అడిగినప్పుడు ప్రధాన ప్రతిపక్షం, మేము రెండు మూడు రోజులవరకు పవర్ ఇష్యూమీద మా నిర్ణయం మాట్లాడుతాము అన్నారు . దానిమీద 16వ తేదీ మీటింగ్ పెట్టి దానిపై ఒక నిర్ణయం తీసుకొందామని అనుకొన్నాము . అదేవిధంగా మీటింగ్ పెట్టాము . సిపిఎం రాలేదు . ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి రాలేదు.. మిగిలిన అందరూ వచ్చారు . మేము ఎప్పుడూ ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పినట్లు సిద్ధంగానే వున్నాము . ఇది రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం . డబ్బులకు సంబంధించిన విషయం కాబట్టి అందరూ కోపరేట్ చేయాలని నేను కూడా ఫైనాన్స్ మినిస్టరుగారితో, రాజశేఖర రెడ్డి గారితో మాట్లాడమని చెప్పడం జరిగింది . నిన్న వారు ఎక్కడ ప్రయత్నించినా దొరకలేదు, అందరం ఒప్పుకొంటే సాయంత్రం డిస్కస్ చేద్దాము , 21న ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం పెట్టాము , 24 తో పార్లమెంటు కంప్లీటవుతుంది . కాబట్టి యునానిమస్ కన్సెంట్ ఇచ్చి, తీర్మానం ఇస్తే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకొన్నట్లవుతుందని భావించాము. అది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను. ప్రజలకే వదిలిపెడుతున్నాను . మీ కన్సెంట్ తీసుకొని ప్రవేశపెడతాము లేకపోతే నిర్ణయం ఛైర్‌కే వదిలివేద్దామని అనుకొన్నాము . మేము చెబుతున్నాము కాబట్టి మీరు బయటకు పోవద్దు ఈరూములోనే వుండాలి . ముఖ్యమంత్రిగారు మేము ఎక్కడ పెట్టమంటే అక్కడే సంతకం పెట్టాలి. అంటే అది మీకే వదిలివేస్తున్నాను . స్పీకర్‌గారికే వదిలివేస్తున్నాను . అంతకుమించి రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం కాబట్టి వారికే వదిలివేస్తున్నాను .

MADAM SPEAKER: There is no Evening Session today. Discussion on Resolution regarding 11th Finnce Commission will be taken up on 19-08-2000.

The House is adjourned to meet again at 8-30 AM tomorrow.

(The House then adjourned at 1-40 PM to meet again at 8-30 AM on Friday, the 18th August, 2000.)